VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 28-06-2023 సంపుటి : 04 సంచిక : 262 పేజీలు : 8 వెల : రూ 3-00

# 5 వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని




భోపాల్, జూన్27: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కరోజులోనే ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. భారతీయ రైల్వే ఒక్కరోజులో 5 వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించడం ఇదే మొదటిసారి. అంతకుముందు ఒకే రోజు రెండు వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించిన రికార్డ్ ఉంది. ఈసారి ఏకంగా 5 వందే భారత్ ట్రైన్స్ ప్రారంభించింది భారతీయ రైల్వే. మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ భోపాల్‌లోని రాణీ కమలాపతి రైల్వేస్టేషన్ నుంచి ఐదు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అందులో రెండు రైళ్లను ప్రత్యక్షంగా ప్రారంభించగా, మరో మూడు రైళ్లను వర్చువల్ ఈవెంట్ ద్వారా ప్రారంభించారు. మధ్యప్రదేశ్‌లో రెండు, కర్నాటకలో ఒకటి, బీహార్ , ఝూర?ండ్ రాష్ట్రాలను కనెక్ట్ చేస్తూ ఒక రైలు, ముంబై-గోవా రూట్‌లో మరో వందే భారత్ ట్రైన్ ప్రారంభమైంది. ఇప్పటివరకు భారతదేశంలో 18 వందే భారత్ రైళ్లు తిరుగుతుండగా, తాజాగా ప్రారంభించిన 5 వందే భారత్ ట్రైన్స్‌తో ఈ సంఖ్య 23కి చేరుకుంది.తాజాగా ప్రారంభమైన వందే భారత్ రైళ్ల రూట్స్ చూస్తే మధ్యప్రదేశ్‌లో ఒకే రోజు రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభం అయ్యాయి. భోపాల్-జబల్‌పూర్, భోపాల్-ఇండోర్ వరకు రెండు వందే భారత్ ట్రైన్స్ అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే న్యూ-ఢిల్లీ భోపాల్ వందే భారత్ ట్రైన్ అందుబాటులో ఉంది. కర్నాటకలో రెండో వందే భారత్ రైలు ప్రారంభమైంది. ఈ రైలు బెంగళూరు నుంచి హుబ్లీ మీదుగా ధార్వాడ్ వరకు ఈ వెళ్తుంది. 490 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 13 నిమిషాల్లో కవర్ చేస్తుంది. ఇప్పటికే మైసూర్-చెన్నై రూట్‌లో వందే భారత్ ట్రైన్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ముంబై-గోవా మధ్య వందే భారత్ రైలు ప్రారంభం అయింది. ముంబై-గోవా వందే భారత్ ట్రైన్ ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉండగా, ఒడిషా రైలు ప్రమాదం కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే ముంబై నుంచి గాంధీనగర్, సోలాపూర్, సాయినగర్ షిరిడీ, నాగ్‌పూర్-బిలాస్ రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ నడుస్తున్నాయి. ఇక బీహార్, ఝూర?ండ్‌లకు మొదటి వందే భారత్ రైలు అందుబాటులోకి వచ్చింది. పాట్నా, రాంచీ రూట్‌లో వందే భారత్ ట్రైన్ ప్రారంభం అయింది. ఈ రెండు నగరాల మధ్య ఆరు గంటల్లో ప్రయాణించవచ్చు. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ నడుస్తున్నాయి. సికింద్రాబాద్-నాగ్‌పూర్, కాచిగూడ-బెంగళూరు, సికింద్రాబాద్-భువనేశ్వర్, సికింద్రాబాద్-పూణె రూట్లల్లో వందే భారత్ ట్రైన్స్ ప్రారంభం అవుతాయని కొంతకాలంగా వార్తలొస్తున్నాయి.

# శత్రువులంతా ఒక్కటయ్యారు

**ప్రతిపక్ష పార్టీల్లో భయం కనిపిస్తోంది**
**ప్రతిపక్షాలను చూస్తే జాలేస్తోంది**
**మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ**



భోపాల్,జూన్27: 2014, 2019 ఎన్నికల్లో లేని భయం ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల్లో కనిపిస్తోందని, 2024లో బీజేపీకి ఓటేయాలనే ప్రజల సంకల్పాన్ని విపక్షాలు చూస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్ర దేశ్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన బీజేపీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల పాట్నా వేదిక జరిగిన విపక్షాల సమా వేశం గురించి ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక పార్టీలు రెచ్చిపోలేదని.. ఇప్పుడు శత్రువులంతా ఒక్కటయ్యారని ఆయన అన్నారు. ఒకరినొకరు తిట్టుకునే పార్టీలు ఇప్పుడు సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని ఆయన అన్నారు. వారిని చూస్తే జాలేస్తోందని ప్రతిపక్షాలపై ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల ముందు విపక్షాల ఐక్యతను ప్రధాని మోదీ కొట్టిపారేశారు. ప్రతిపక్షాల భయాల్ని చూస్తే 2024లో ప్రజలు మరోసారి బీజేపీకి ఓటేయాలనే సంకల్పం కనిపిస్తోందని మోడీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు కొన్ని నెలలు ఉండటంతో ప్రతిపక్షాలు ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం 'గ్యారెంటీ' అనే పదం పాపులర్ అవుతోందని.. ఈ మధ్య ఓ ఫోటో సెషన్ మీటింగ్ జరిగింది.. ఈ ఫోటోలు చూస్తే అందరూ కలిసి రూ. 20 లక్షల కోట్ల అవినీతి చేయడం గ్యారెంటీ అని అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల పాట్నా సమావేశాన్ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, టీఎంసీ, కాంగ్రెస్, ఎన్సీపీల ఉద్దేశిస్తూ.. ఆ పార్టీలకు అవినీతికి సంబంధించిన హామీ మాత్రమే ఉందని, ప్రజలు అవినీతి పరులను శిక్షించే హామీని అంగీకరిస్తారా ..? లేక అవినీతి చేసే పార్టీల హామీని అంగీకరిస్తారా..? తేల్చుకోవాలని ప్రధాని సూచించారు.

# సీఎం జగన్‌పై బురద చల్లేందుకే పవన్ యాత్ర: ఆళ్ల నాని



అమరావతి: పవన్ భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సీఎం జగన్‌పై బురద చల్లేందుకే పవన్ యాత్ర అంటూ మాజీ మంత్రి ఆళ్ల నాని దుయ్యబట్టారు.మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎవరైనా ప్రజల దగ్గరకు వెళ్లి మాకు అధికారం ఇస్తే పలానా మేలు చేస్తామని చెప్పుకుంటారు. కానీ పవన్ మాత్రం సీఎం జగన్‌ను దూషించటానికే యాత్ర చేస్తున్నారు" అని ఆళ్ల నాని మండిపడ్డారు."చంద్రబాబుని ఎలాగైనా సీఎం చేయాలనే ఉద్దేశంతో పవన్ పని చేస్తున్నారు. ఎన్నిరకాలుగా మమ్మల్ని దూషిస్తున్నా మేము సహనంతో ఉన్నాం. అంతేతప్ప చేతగానితనం కాదు. మా నాయకులేనే కాదు.. ప్రజలను కూడా దూషిస్తున్నారు. గత ఎన్నికలలో తనను ఓడించారనే అక్కసుతో మాట్లాడుతున్నారు. ప్రశాంతమైన గోదావరి జిల్లాల్లో అలజడి సృష్టిస్తున్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. రాయలసీమ గూండాలు అంటూ ప్రాంతాల మధ్య గొడవలు పెడుతున్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్ అనేదే లేదన్న సంగతి రాష్ట్రమంతటా తెలుసు. కానీ తన స్వార్దం కోసం కులాలు, ప్రాంతాలను వాడుకుంటున్నారు" అంటూ ఆళ్ల నాని నిప్పులు చెరిగారు."అంతర్వేదిలో రథం దగ్ధమైతే సీబిఐ విచారణకు జగన్ ఆదేశించారు. అంతేకాదు కొత్త రథాన్ని తయారు చేయించి ఆయనే స్వయంగా ప్రారంభించారు.

# కొత్త తరహాలో దేశానికి వచ్చిన రుతుపవనాలు

విశాఖపట్టణం, జూన్ 27, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా రుతుపవనాలు దేశంలోని వివిధ ప్రాంతాలకు వేగంగా చేరుకున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది రుతుపవనాలు ఇప్పటి వరకు దేశంలోని 80 శాతానికి పైగా ప్రాంతాలను చేరుకున్నాయని భారత వాతవరణ శాఖ సీనియన్ శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ కుమార్ వెల్లడించారు. రుతు పవనాలు ఆదివారం ఒకే రోజు ఢిల్లీ, ముంబైకి చేరుకున్నాయి. 62 ఏళ్ల తర్వాత ఇలా జరుగుతోందని డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. రుతుపవనాలు ముంబైకి సాధారణంగా జూన్ 11, అలాగే దిల్లీ జూన్ 27వ తేదీకి చేరుకుంటాయని తెలిపారు. అయితే దీనిని నేరుగా వాతావరణ మార్పులతో ముడి పెట్టలేమని ఆయన అన్నారు. దీనిని గుర్తించడానికి 30 నుంచి 40 సంవత్సరాల డేటా అవసరం అవుతుందని వాతావరణ శాస్త్రవేత్త చెప్పారు. ఈ సంవత్సరం రుతు పవనాలు కొత్త తరహాలో దేశానికి వచ్చాయని డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. 'సాధారణంగా, రుతుపవనాలు అల్పపీడన జోన్ ద్వారా సక్రియం చేయబడతాయి. అల్పపీడన జోన్ వల్ల ఏర్పడి అధిక వేగవంతమైన గాలులు రుతుపవనాలు వేగంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరుకునేలా చేస్తాయి. ఇది వర్షపాతాన్ని కలిగిస్తుంది' అని ఆయన చెప్పారు.

# అధికారంలోకి వస్తే తూర్పుకాపుల లెక్కలు తీస్తాం: పవన్ కల్యాణ్



భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తనకు బలమైన జ్ఞాపకాలను ఇచ్చిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుకాపుల సంక్షేమానికి బీజం ఇక్కడే పడిందని చెప్పారు.'వారాహి యాత్ర'లో భాగంగా భీమవరంలో తూర్పుకాపు రాష్ట్రస్థాయి నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమమే జనవాణి అని చెప్పారు. తూర్పుకాపులు తమ సమస్యలు చెప్పినప్పుడు క్షుణ్ణంగా విన్నానని, వారి క్షోభను దగ్గరి నుంచి చూశానని అన్నారు."వంశధార నిర్వాసితుల్లో ఎక్కువమంది తూర్పుకాపులే. వాళ్లు ఎక్కువగా వలసలు వెళ్తున్నారు. దేశంలో ఏ నిర్మాణం వెనుకైనా ఉత్తరాంధ్ర తూర్పు కాపులున్నారు. వారి జనాభాపై ఒక్కో ప్రభుత్వం ఒక్కో లెక్క చెబుతోంది. ఏ ప్రాతిపదికన లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు. జనసేన వస్తే ముందుగా లెక్కలు తీస్తాం. తెలంగాణ సమాజంలోనూ తూర్పుకాపుల సంఖ్య ఎక్కువ. అందుకే సమాజానికి ఎంతో చేస్తున్న తూర్పు కాపులకు ఏదోఒకటి చేయాలని పరితపిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# జగన్ తో అనిల్ భేటీ

విజయవాడ, జూన్ 27,కొంతకాలం పార్టీకి దూరంగా ఉండి? ఇటీవలే మళ్లీ ఆక్టివ్ అయిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సీఎం జగన్‌ను కలిశారు. ఇటీవల ఆనం రామనారాయణరెడ్డితో అనిత్ కుమార్‌కు మాటల యుద్ధం జరుగుతుండడం, టీడీపీ నేత నారా లోకేశ్ నెల్లూరు జిల్లాలో పర్యటిస్తుండడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ ఈ సమావేశం జరిగింది. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. నెల్లూరు జిల్లాలో వైసీపీ పరిస్థితులపై జగన్ చర్చించారు. నెల్లూరు సిటీ పార్టీలో విభేదాలు తలెత్తడం వంటి అంశాలపై జగన్‌కు అనిల్ వివరించారు. అనిల్ కుమార్ యాదవ్‌కు నెల్లూరు సిటీలో రాజకీయం కలిసిరావడం లేదు. సొంత పార్టీలోనే ఆయనకు వ్యతిరేకత కనిపిస్తుంది. నెల్లూరు సిటీ నుంచి ఈ సారి అనిల్‌కు సీటు లేదంటూ ఐటీవల బాగా ప్రచారం జరిగింది. ఇక అనిల్‌ని టార్గెట్ చేసుకుని నారా లోకేష్, ఆనం రామ్ నారాయణ రెడ్డి..ఇతర టిడిపి నేతలు పెద్ద ఎత్తున



ఫైర్ అవుతున్నారు. వాటికి అనిల్ ఒక్కరే కౌంటర్ ఇచ్చుకుంటున్నారు. ఇక సొంత బాబాయ్ రూప్ కుమార్ యాదవ్‌తో ఉన్న విభేదాలు కాస్తా పార్టీలో ఇబ్బందిగా మారాయి. దీంతో ఇరువురు మధ్య మాటల యుద్ధం నడిచింది. ఆ తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న అనిల్ కుమార్ నాలుగు రోజుల క్రితమే మౌనం వీడి మీడియా ముందుకు వచ్చారు. జిల్లా రాజకీయాల్లో తాను ఎదుర్కొంటోన్న ఇబ్బందులన్నింటినీ అనిల్‌కు కుమార్.. సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. తనను ఇబ్బంది పెడుతున్న నాయకుల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేసినట్లు సమాచారం. అనిల్‌తో జిల్లా రాజకీయాలపై చర్చించిన జగన్? ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ పటిష్టంగా ఉందని.. పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించినట్లు సమాచారం. ఇక తన నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు డెవలప్‌మెంట్ పనులకు నిధులు ఇవ్వాల్సిందిగా అనిల్ కుమార్ యాదవ్ కోరారు. ఎమ్మెల్యే రిక్వెస్టులపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి.. నిధుల మంజూరు చేయాలని వెంటనే అధికారును ఆదేశించారట. ఈ భేటీతో కొంతకాలంగా నెలకొన్న విభేదాలు, అనుమానాలకు ఫుల్ స్టాప్ పడినట్లే అంటున్నారు పార్టీ నేతలు.

ఇక పాత అనిల్...

చాలా రోజులుగా సైలెంట్ గా ఉన్న నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్... మళ్లీ మీడియా ముందుకు వచ్చారు. ఇన్నాళ్లూ మీరు ఆడుకున్నారు, ఇకపై అనిల్ ఆట చూపిస్తానంటూ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. పిల్లాడోగిగా ఉన్నప్పుడే ఓ పెద్ద కుటుంబాన్ని నామరూపాలు లేకుండా చేశానన్నారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**5 రోజులు పనిదినాలను మరో ఏడాది పొడిగింపు**

అమరావతి,జూన్27 :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం వైఎస్ జగన్ శుభవార్త చెప్పారు. కార్యాలయాలు, సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ తదితర చోట్ల వర్క్ చేస్తున్న ఉద్యోగులకు 5 రోజులు పనిచేసే విధానాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తున్నట్లు తెలిపారు. దీనిపై సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నేడు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉద్యోగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 వరకూ పనివేళలు ఉంటాయి. గతంలో పొడిగించిన గడువు ఈనెల 27తో ముగియనుంది. దాంతో ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు సర్కార్ మరో సంవత్సరం పొడిగించింది. దీంతో సీఎం జగన్‌కు ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2016లో తొలుత ఈ విధానాన్ని అప్పటి టీడీపీ సర్కార్ ప్రారంభించింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత సచివాలయం ఉద్యోగులు హైదరాబాద్ నుంచి అమరావతి వచ్చేలా ప్రోత్సహించేందుకు అప్పటి ప్రభుత్వం 5 రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టింది. ఏటా దాన్ని పొడిగిస్తూ వచ్చింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా మరో ఏడాది పొడిగించారు. ఐతే.. ఎన్నికల ఏడాది కావడం వల్ల.. జగన్ తీసుకున్న నిర్ణయం వైసీపీకి కలిసొస్తుందే ప్రచారం మొదలైంది.

# 'పవన్ ప్రసంగాలు ఉన్మాదానికి ఎక్కువ.. పిచ్చికి తక్కువ'

తాడేపల్లి: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. పవన్ వారాహి యాత్ర అట్టర్ ఫ్లాప్ అని, ఆయన ప్రసంగాలు ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువ అంటూ ఎద్దేవా చేశారు.పవన్ మానసిక స్థితి బాగాలేదని, ఏం మాట్లాడతాడో అతనికే అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని పవన్ ఎలా చెప్తారని ప్రశ్నించారు. ద్వారంపూడి సవాల్‌కు పవన్ తోక ముడిచారన్నారు.'ప్రతీ గొడవలోనూ జనసేన కార్యకర్తలే ఉంటున్నారు. తమ కార్యకర్తలను గూండాలుగా.. రౌడీలుగా తయారు చేసేలా పవన్ రెచ్చగొడుతున్నాడు. రాష్ట్రం అగ్ని గుండంగా మారిందంటూ చంద్రబాబు, పవన్ ఇద్దరూ కుట్రలు చేస్తున్నారు. అధికారం రావడమే ఆలస్యం అందరినీ లోపల వేసేస్తారట దాని కోసం మీకు ఓటు వేయాలా?. చంద్రబాబుకి, అసలు పుత్రుడు, దత్తపుత్రుడికి దమ్ముంటే మా అయిదేళ్ల పాలన చూసి ఓటు వేయమని చెప్పమనండి. చంద్రబాబు అయిదేళ్ల పాలనలో ఏ రోజూ పవన్ కల్యాణ్ ప్రశ్నించలేదు.మా పాలన చూసి వేయమని మేము అడుగుతున్నాం. మేము సవాల్ విసురుతున్నాం. మీరు 2014-19 పాలన చూసి ఓటు వేయమని అడగగలరా?. చంద్రబాబు లాంటి చండాలుడు రాష్ట్రానికి అవసరం లేదని ప్రజల అభిప్రాయం. 219 దేవాలయాలు కూల్చేశామని పవన్ విమర్శిస్తున్నాడు. గుళ్లు కూల్చేసిన దుర్మార్గుడు చంద్రబాబు కదా. బీజేపీ, టీడీపీ హయాంలో కదా గుళ్లని కూల్చేసింది. ఆ సమయంలో దేవాదాయ మంత్రి బీజేపీ నేత కాదా? కూల్చేసిన గుళ్లను సీఎం జగన్ పునఃనిర్మిస్తున్నారు.' అని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 28-06-2023

## బిజెపి,బిఆర్ఎస్‌ల బంధం పెనవేసుకుంటోందా ?

కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణ బీజేపీలో పరిస్థితులు చాలావరకు మారాయన్న చర్చ సాగుతున్న వేళకాంగ్రెస్ గూటికి చేరేందుకు చాలామంది ఆసక్తి చూపడం ప్రత్యక్షంగా కనిపిస్తున్న చిత్రం. ఈ క్రమంలో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ తన ప్రత్యర్థి కాంగ్రెస్ అన్న విషయాన్ని కూడా అంగీకరించింది. ఇటీవల ఏ సమావేశం జరిగినా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కెటిఆర్‌లో కాంగ్రెస్‌నే టార్గెట్ చేయడం,రేవంత్ రెడ్డి ధరణి పోర్టల్‌పై చేస్తున్న ఆరోపణలను తిపపి కొట్టడం ద్వారా కాంగ్రెస్ తమ ప్రత్యర్థి అని పార్టీ శ్రేణులకు సమాచారం ఇచ్చినట్లు అయ్యింది. ఈ విషయంలో ఓ రకంగా కాంగ్రెస్ విజయం సాధించిందనే చెప్పాలి. అకప్పటికీ, ఇప్పటికీ మార్పులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పట్ల సానుకూల ధోరణి వస్తోంది. ఇంతకాలం బిఆర్ఎస్‌కు మేమే ప్రత్యామ్నాయం అంటూ జబ్బలు చరుచుకున్న బిజెపి నేతలను పట్టించుకునే పరిస్థితి కానరావడం లేదు. మొన్నటి వరకూ మేమే ప్రధాన ప్రతిపక్షం..మేమే బీఆర్ఎస్‌ను ఢీకొట్టేది.. మేమే అధికారం లోకి వచ్చేదని చెప్పుకున్న కమలనాథులు ఇప్పుడు ఆ మాటలు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేస్తే తమకు మైలేజీ వస్తుందని భావించారు. నిజానికి నాలుగు మంచి పనులు చేసే బదులు...ఎవరినో అరెస్ట్ చేస్తే లబ్ది పొందాలన్న దురాలోచనలో బిజెపి ఉందంటేనే ఎంతకు దిగజా రిందో అర్థం చేసుకోవచ్చు. కవిత విషయంలో అగ్రనేతలు సరైన నిర్ణయం తీసుకోవట్లేదని.. చాలా మంది అసంతృప్తికి లోనవుతున్న మాట వాస్తవం. ఇప్పుడు కీలక నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయంలోనే పార్టీ అగ్రనాయకత్వంతో విభేదిస్తున్నారు. బిజెపి పరిస్థితి చూసే పొంగులేటి , జూపల్లిలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్న నేతలు కూడా ఇతర పార్టీలో చేరిన వారిని తిరిగి రప్పించే యత్నాలు చేయడం..రాహుల్ భరోసా ఇవ్వడం.. ఊరిస్తున్న కర్నాటక ఫలితాల కారణంగా ఇప్పుడు కాంగ్రెస్ మెల్లగా పుంజుకోవడం కనిపిస్తోంది. అందుకే బిజెపిలో ఉన్న కొందరు నేతలు పార్టీని వీడేంత పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేయక పోవడమే బీజేపీకి పెద్ద మైనస్ అయ్యిందని సొంత పార్టీ నేతలు అక్కడక్కడా చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ దౌర్భాగ్య పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇక బీఆర్ఎస్ కూడా అప్పట్లో బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసినంత పనిచేసి.. చివరికి కోర్టు జోక్యంతో వెనక్కి తగగ్గింది. ఇప్పుడా కేసు వ్యవహారం ఏమయ్యిం దో జనాలకు అరథం కావడంలేదు. ఈ పరిణామాలన్నీ బీజేపీ-బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం ఉన్నదన్న వాదనలు వస్తున్నాయి. మొత్తానికి తెలంగాణలో ఇప్పటి వరకూ బీజేపీని బలోపేతం చేసుకోవ డానికి ఏ చిన్న అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకున్న కమలనాథులు.. కవితను అరెస్ట్ చేసే సువార్ణవాకాశం వచ్చినా వాడుకోలేదన్న భావనలోనే ఉన్నారు.. దీంతో జనాల్లో బీఆర్ఎస్-బీజేపీ మధ్య ఏదో నడుస్తోందనే చర్చ బాగా ప్రచారం సాగుతోంది. మరోవైపు.. ఈ మధ్య కేసీఆర్,కెటిఆర్‌లు పదేపదే కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతుండటం.. అదే బాటలో మంత్రులు, పార్టీ నేతలు కూడా నడవడంతో లోలోపల ఏమేం జరుగుతోందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదేమో అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికలకు మరో ఐదు నెలల సమయం ఉంది. లోపు మరిన్ని పరిణామాలు చోటుచేసుకుం చెప్పలేం. ఈలోపు పార్టీని ప్రజల్లోకి వేగంగా తీసుకుని వెళ్లాలని కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఖమ్మంలో రాహుల్ లేదా ప్రియాంకలతో భారీ బహిరంగసభ నిర్వహించ బోతున్న సందర్భంగా చేరికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. భారీగా చేరికలతో సంచలనం సృష్టించాలని చూస్తోంది. పొంగులేటి, జూపల్లిలు రాహుల్‌ను కలిసిన తరవాత ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉంటారు. కాంగ్రెస్ వీడి వివిధ పార్టీల్లో చేరిన వారితో పాటు, అధికార బిఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్తులను కూడా చేర్చుకోవడం ద్వారా బిఆర్ఎస్, బిజెపిలకు షాక్ ఇవ్వాలని చూస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నారు. ఇదంతా కూడా కాంగ్రెస్ అగ్రనేతల కనుసన్నల్లో నడుస్తోందన్న ప్రచారం ఉంది. ఓ వైపు దిగ్విజయ్ సింగ్, మరోవైపు డికె శివకుమార్ ఆరా తీస్తుండగా వారిని ప్రియాంక సమన్వయం చేస్తున్నారని తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. అధిష్టానం జోక్యంతోనే ఇటీవల ఎంపి కోమటిరెడ్డి సైలెంట్ అయ్యారు. భట్టి పాదయాత్రను అంతా స్వాగతిస్తున్నారు. ఇలా చేయడం వల్ల గ్రూపు రాజకీయాల తలనొప్పులు కూడా ఉండవన్న భావన ఉంది. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావులను పార్టీలోకి తీసుకుని వచ్చేందుకు అంగీకరింప చేశారు. దక్షిణాదిలో పూర్తిగా ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటకలో అఖండ విజయం సాధించడంతో కొత్త శక్తి వచ్చింది. ఇప్పుడు అదే ఫార్ములాను తెలంగాణలో అనుసరించే ప్రయత్నాల్లో ఉన్నారు. టీఆర్ఎస్ వరుసగా రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తాజాగా.. బీఆర్ఎస్ పేరిట అటు జాతీయ రాజకీయాలవైపు దృష్టి సారించిన తెలంగాణ సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావడానికి అన్ని రకాల ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తెలంగాణ రాజకీయాల్లో తనముద్రనుచూపే అవకాశం ఉన్నారు. దక్షిణాదిన మనుగడలేని కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ద్వారా ఎక్కువ ఎంపీ స్థానాలు గెలుపొందాలనేదే అధిష్టానం వ్యూహంగా ఉంది. కర్ణాటకలో ప్రకటించిన పథకాలు తెలంగాణలోనూ అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇవ్వదలిచినట్టు గత కొన్నిరోజులుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో చేరికలపై రేవంత్ రెడ్డి ప్రధానంగా దృష్టి సారించారు. తెలంగాణలో బిజెపి విసిరిన వలలో చిక్కుకున్న నేతలు హస్తం గూటికి చేరేందుకు పావులు కదుపుతున్నట్లు గత కొన్నిరోజులుగా ప్రచారం సాగుతోంది.

## బక్రీద్ పండుగ రోజున రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



నంద్యాల మా ప్రతినిధి జూన్ 27 విభారె న్యూస్ :- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పవిత్ర బక్రీదు పండుగను పురస్కరించుకొని భీమవరం రోడ్డులోని పాతయిడ్గా మసీదు నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ సందర్భంగా మసీద్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్వార్ ఖాన్ మసీద్ ఇమామ్ హజరత్ అబ్దుల్ హాజీ సాహెబ్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాకుబ్, ఉస్మాన్ బాషా ,రెడ్ క్రాస్ నంద్యాల మండల సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ సోహెల్ ,ఆల్ మదర్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం,పఠాన్ పేట మున్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్రత్ అబ్దుల్ హాజీ సాహెబ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ హాజరత్ ఇబ్రహీం అలైహి సలాం గారి ఆధ్వర్యంలో త్యాగాలకు ప్రతీక గా జరుపుకోవడం జరుగుతుందని కావున ఈ పవిత్ర బక్రీద్ పండుగ రోజున స్వచ్ఛంద రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలవాలన్నారు. దస్తగిరి మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో సేకరించిన నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ పంపడం జరుగుతుందని, అలాగే రక్తదానం చేసే యువకులు ఉదయం నమాజ్ కు వచ్చేటప్పటికి టిఫిన్ చేసి రావాలని, ఈ రక్తదాన శిబిరము బక్రీదు పండగ రోజున పండగ నమాజు తర్వాత నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాతఈద్ గా ఆవరణంలో ఉ ంటుందన్నారు.

## మైనార్టీల అభివృద్ధి జగన్ ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర మైనార్టీ సలహాదారు అబీబుల్లా**



ఎమ్మిగనూరు టౌన్, జూన్ 27.విభారె న్యూస్మైనార్టీల ఆర్థిక సామాజిక అభివృద్ధి జగన్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీ సలహాదారు హబీబుల్లా అన్నారు.రాష్ట్ర పర్యటనలో భాగంగా ఎమ్మిగనూరుకు వచ్చిన ఆయన వైసీపీ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అనేక పథకాల ద్వారా వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు.గడిచిన నాలుగేళ్లలో డి బి టి ద్వారా వివిధ పథకాలకు 34 లక్షల లబ్ధిదారులకు రూ11,896 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.నాన్ డిబిటి ద్వారా వేలకోట్లను మైనారిటీలకు ఖర్చు చేశారన్నారు.అమ్మ ఒడి ద్వారా మూడు లక్షల మైనారిటీ విద్యార్థులకు వారి తల్లితండ్రుల ఖాతాలో డబ్బు జమ చేయడం జరిగిందన్నారు.రెండు లక్షల 20 వేల మంది ముస్లిం మహిళలకు వైయస్సార్ చేయూత అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా వర్క్ బోర్డు అధ్యక్ష ఉపాధ్యక్షులు, వైయస్సార్ సిపి మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కొత్త నిరసన కార్యక్రమంతో జనాల్లోకి టీడీపీ

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగేళ్ళ నరకంపేరిట ప్రారంభం**

అమరావతి,జూన్27(ఆర్ఎన్ఎ): కొత్త నిరసన కార్యక్రమంతో టీడీపీ నేతలు కార్యకర్తలు జనాల్లోకి వెళ్ళనున్నారు. ఇంతకీ ఆ కార్యక్రమం పేరు ఏమిటంటే నాలుగేళ్ళ నరకం. జగన్మోహన్ రెడ్డి పాలనలో జనాలు పడుతున్న అవస్తలను అనుభవిస్తున్న నరకాన్ని ఉదాహరణలతో సహా చూపేందుకే ఈ కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడు మొదలు పెట్టబోతున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామీణప్రాంతాల నుండి పట్టణాలు నగరాల వరకు ప్రతిరోజు నిర్వహించబోతున్నారు. వైసీపీ నేతల కారణంగా బాధలుపడిన జనాలను పోలీసులు తదితర విభాగాల కారణంగా ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందులను హైలైట్ చేయటమే టార్గెట్. అధికారపార్టీ నేతలు ముఖ్యంగా ఎస్సీ బీసీలతో పాటు దళిత వర్గాల మీద చేస్తున్న దాడులను వివరించబోతున్నారు. మహిళల మీద పెరిగిపోతున్న హత్యాచారాలను ప్రస్తావించాలని చంద్రబాబు తమ్ముళ్ళకు ఆదేశించారు. నాలుగేళ్ళ ల్లో జరిగిన అకృత్యాల వివరాలను ఊరూరా వివరించబోతున్నారు. జగన్ హయాంలో జనాల పరిస్థితి ఎలాగ తయారయ్యిందో వివరించటమే లక్ష్యంగా తమ్ముళ్ళంతా పర్యటించబోతున్నారు. సామాజికవర్గాల వారీగా బాధితుల వివరాలను ప్రకటించబోతున్నారు. అలాగే అధికారపార్టీ నేతల భూకబ్జాలను దౌర్జన్యాలను కూడా వివరించబోతు న్నారు. పేదలకు చెందిన భూములను వైసీపీ నేతలు ఆక్రమించుకున్న వివరాలను కూడా చదివి వినిపించాలని అధినేత ఆదేశించారు. నాలుగేళ్ళ వైసీపీ అన్యాయాలను జగన్ నేతృత్వంలో దిగజారిన లా అండ్ ఆర్డర్ పరిస్థితిని వివరించబోతున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న నేపధ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రకరకాల కార్యక్రమాలతో జనాల్లోకి వెళ్ళటమే లక్ష్యంతో చంద్రబాబు కార్యక్రమాన్ని డిజైన్ చేశారు. అధినేత తీరుచూస్తుంటే మరో పదినెలల పాటు నేతలు కార్యకర్తలందరినీ జనాల్లోనే ఉండేట్లుగా ప్లాన్ చేసినట్లు కనబడుతోంది. తొందరలోనే మరిన్ని కార్యక్రమాలతో జనాల్లో చొచ్చుకుపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు జగన్ వినూత్న కార్యక్రమాలతో మంత్రులు ఎంఎల్ఏలు నేతలను జనాల్లోనే ఉ ండేట్లుగా కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కూడా ఇందులో భాగమే. జూలై1వ తేదీనుండి మొదలవ్వబోయే జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రులు ఎంఎల్ఏలు మండలాలు కేంద్రాలుగా పర్యటించబోతున్నారు .ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు కార్యక్రమాలు లబ్దిదారులకు అందుతున్నది లేనిది తెలుసుకోవటమే లక్ష్యం. పథకాలు అందని వాళ్ళకే వర్తింపచేయాలని జగన్ ఆదేశించారు. కాబట్టి జగన్ కార్యక్రమానికి విరుగుడుగా చంద్రబాబు నాలుగేళ్ళ నరకమనే కార్యక్రమాన్ని రూపొందించారు.

## దళితులకు అండగా జగన్ సర్కార్

**అసత్య వార్తలపై మండిపడ్డ మంత్రి వనిత**

కాకినాడ,జూన్27: దళితులకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకున్నది తమ ప్రభుత్వమే నని హోంమంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. దళితులపై అత్యాచారాలు,హత్యలు అంటూ ప్రచురించిన వార్తలపై ఆమె మండిపడ్డారు. దళితులకు అత్యధిక భద్రత కల్పిస్తుంది కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని హోంమంత్రి మరోసారి గుర్తు చేశారు.దళితులపై దాడులు జరిగిన ఘటనలకు సంబంధించి వెను వెంటనే చర్యలు తీసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చేసాం. ఈ విషయాలు ఈనాడుకు పట్టవా... వాటిని ఎందుకు ప్రచురించడం లేదని, చంద్రబాబు హయాంలో ఎన్నో దారుణాలు జరిగాయి అప్పుడు దళితులపై జరిగిన దాడులకు సంబంధించి పచ్చ మీడియా ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. టిడిపి హయాంలో దళితులపై దాడులకు సంబంధించి రాష్ట్రం దేశంలోనే 4వ స్థానంలో నిలిచింది. దళితులను అన్ని రకాలుగా ఆదుకున్నది సీఎం జగనన్నే అని చెప్పడంలో సందేహమే లేదు.రాజకీయంగా ,సామాజికంగా ఎన్నో అవకాశాలు కల్పించారు. దళితులకు అత్యధిక భద్రతను కల్పిస్తుంది కూడా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే. నాలాంటి సాధారణ దళిత మహిళలకు రాష్ట్ర హోం మంత్రిగా అవకాశం కల్పించింది జగనన్నే. టిడిపి హయాంలో దళితులకు హోం మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలి. ఒకటి రెండు సంఘటన బూచిగా చూపించి వైఎస్సార్ సీపీకి దళితులను దూరం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు.అది ఎప్పటికీ సాధ్యం కాదు' అని తెలిపారు.

## రూపాయి మారకంతో కష్టాలు

**ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేని కేంద్రం**

**సమస్యలపై చర్యలకు ముందుకు రాని ప్రభుత్వం**

న్యూఢిల్లీ,జూన్27 : ధరలు పెరుగుతున్నాయి. పెట్రోల, గ్యాస్ ధరలను మార్కెట్ ధరలకే కొంటున్నాం. ధరల విపరీత పెరుగుదలతో సామాన్యుల జీవనం భారంగా మారిన స్థితిలో బియ్యం, పప్పు, పాలు వంటి ఆహారపదార్థాలను కూడా వదలకుండా పాలకులు జీఎస్టీ బాదేస్తున్నారు. కొత్త ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం, ఉన్నవాటిని పైమెట్టు ఎక్కించి ఎక్కువ పన్నువేయడం వంటి విన్యాసాలు జరుగుతున్నాయి. మన ఆర్థికస్థితినీ, ముంచుకొస్తున్నముప్పునూ కచ్చితంగా అంచనా వేసుకొని జాగ్రత్తపడటం అంతకంటే ముఖ్యం. ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం వల్ల నిరుద్యోగం పెరిగిపోతోంది. దేశం అప్పులు కూడా ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. అయినా పురోగమించడం లేదు. సమస్యలను పార్లమెంటులో చర్చించడం లేదు.చరిత్రలో ఎన్నడూలేనంత కనిష్ఠస్థాయికి రూపాయి మారక విలువ పడిపోయింది. డాలరు ధాటిని తట్టుకోలేక రూపాయి గిలగగిల కొట్టుకుంటోంది. అయితే ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలు కుప్పకూలి పోయాయనీ సమర్థించుకుంటున్నారు. రూపాయి విలువ పతనానికి వెలుపలి ప్రభావాలతో పాటు, మన ఆర్థికవ్యవస్థ బలహీనత, కట్టుతప్పిన ద్రవ్యోల్బణం వంటి అంతర్గత కారణాలూ ఉంటాయి. ఎగుమతులు తగ్గడం, విదేశీపెట్టుబడులు తరలిపోవడం, కరెంట్ ఎకౌంట్ లోటు జీడీపీలో మూడుశాతానికి చేరుకోవడం వంటివి ప్రమాద సంకేతాలు. కీలకమైన ఆర్థిక సూచికలన్నింటా భారత్ బలహీనంగానే ఉన్నది. ద్రవ్యోల్బణం ఎనిమిది శాతానికి చేరడం, వృద్ధిరేటు పెరగకపోవడం, ఎగుమతు లకంటే దిగుమతులు హెచ్చడం వంటివి గమనించుకోవాలి. ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. క్రమంగా ప్రతిపక్షాలకూ, ప్రభుత్వానికీ మధ్య ఘర్షణ వాతావరణం పెరగడమే కానీ, తగ్గిన దాఖలాలు కనపడలేదు. మోదీ రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత సంఘర్షణ మరింత పెరుగుతూ వస్తోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య పరిస్థితి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా మారింది. దేశంలో అసాధారణమైన రీతిలో ద్రవ్యోల్బణం కొనసా గుతోంది. నిత్యావసర వస్తువుల దిగుమతి వ్యయం తీవ్రంగా పెరిగింది. నిత్యావసర వస్తువు ధరా ఆకాశానికి అంటింది. పైపెచ్చు ఆహార పదార్థాలపై కూడా జీఎస్టీ వడ్డింపులు పెరిగాయి. నియంతృత్వ ధోరణులతో పాలన చేయలేమని పాలకులు గుర్తించాలి.

## ఈటల రాజేందర్ హత్యకు కుట్ర

**భార్య జమున సంచలన ఆరోపణలు**

హుజూరాబాద్,జూన్27 : ఈటెల రాజేందర్ హత్యకు కుట్ర జరుగుతుందని ఆయన భార్య జమున సంచలన ఆరోపణలు చేశారు. ఈటెలను హత్య చేయడానికి రూ.20 కోట్లు కోట్లు ఖర్చు చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారని..కేసీఆర్ ప్రోత్సాహకంతోనే కౌశిక్ చెలరేగిపోతున్నారన్నారు. మహిళలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మెడలో చెప్పుల దండ వేస్తారని..కౌశిక్ ను జనంపైకి పిచ్చికుక్కలా వదిలేశారని జమున మండిపడ్డారు. కేసీఆర్ ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే గత కొంతకాలంగా ఈటెల రాజేందర్ బీజేపీని వీడి కాంగ్రెస్ లో చేరబోతున్నారనే ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో ఈటెలకు హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో హస్తినకు పయనమయ్యారు. అక్కడే రెండురోజుల పాటు ఉన్న ఈటెల అమిత్ షా, జేపీ నడ్డా భేటీ తరువాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. కానీ ఆయన ఢిల్లీ పర్యటన ఆంతర్యం

ఏంటో తెలియలేకపోయింది. ఈ క్రమంలో ఈటెల భార్య జమున ఉన్నట్టుండి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను మార్చాలని ఈటెల, కోమటిరెడ్డి పార్టీ హైకమాండ్ ను కోరారని కొద్దిరోజుల క్రితం వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు నో చెప్పిన బీజేపీ హైకమాండ్.. ఈటల, రాజగోపాల్ రెడ్డి సహా పలువురు కీలక నేతలకు ఇతర బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకున్నట్టు ప్రచారం జరిగింది. అయితే దీనిపై అంతగా సంతృప్తి చెందని ఈ ఇద్దరు నేతలు ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో ఇటీవల బీజేపీ నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ఈటెల పాల్గొనలేదని..అందుకే ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్టు తెలుస్తుంది. మరి బట్టలు మార్చినంత ఈజీగా పార్టీని మార్చేవాడిని కానని వ్యాఖ్యలు చేసిన ఈటెల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. తమ పార్టీలోనే తాను ఎప్పుడు పోతానో అని ఎదురుచూస్తున్నట్టు ఈటెల బాంబ్ పేల్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈటెల రాజేందర్ ఎలాంటి నిర్ణయం అయినా తీసుకునే అవకాశం ఉంది.

## మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి మృతి

## తెలంగాణ రైతాంగ పోరాటంలో తనదైన ముద్ర

హైదరాబాద్,జూన్27 : రాజ్యసభ మాజీ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి ఈ ఉదయం స్వల్ప అస్వస్థతతో హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. సిద్దిపేట జిల్లా చిట్టాపూర్‌కి చెందిన రామచంద్రారెడ్డి తొలితరం కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్నారు. సిటీ కాలేజీలో పట్టభద్రులైన రామచంద్రారెడ్డి తర్వాత రాజకీయాల్లో పూర్తి కాలం పనిచేశారు. స్వగ్రామం చిట్టాపూర్ సర్పంచ్‌గా, దుబ్బాక సమితి అధ్యక్షుడిగా, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, అప్పటి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడిగా, దొమ్మాట

ఎమ్మెల్యేగా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా, రాజ్యసభలో ఆ పార్టీ నేతగా, రాజ్యసభ హామీల అమలు స్థాయి సంఘం సభ్యుడిగా, వివిధ హోదాల్లో విశిష్ట సేవలు అందించారు రామచంద్రారెడ్డి. ఈమధ్య భారత్-చైనా మిత్రమండలికి అధ్యక్షుడిగా, %జ =% ఫౌండేషన్, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు వంటి సంస్థలకు సభ్యుడిగా సేవలందించారు. లోక్‌సత్తాలో కూడా కొంతకాలం కలిసి పని చేశారు రామచంద్రారెడ్డి.70 ఏళ్ల పాటు రాజకీయాలలో క్రియాశీలంగా పనిచేసి మచ్చలేని వ్యక్తిగా పేరుపొందారు. సోలిపేట రామచంద్రారెడ్డికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉ న్నారు. మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి చిన్న కూతురును తమ పెద్ద కొడుకు వెంకటేశ్వర్ రెడ్డికి చేసుకున్నారు. రామచంద్రారెడ్డి మృతదేహాన్ని బంజారాహిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్ లో ఉంచారు. ఈ సాయంత్రం 4 గంటలకు ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయి.

## విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు తగ్గించాలీతీ

### ఈ నెల 30 తేదీ మండల విద్యుత్ కార్యాలయాల ముందు ధర్నా

నంద్యాల రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకునేందుకు మరోసారి విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమని విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఐ నేతలు హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ విద్యుత్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల వినియోగించిన విద్యుత్ బిల్లులే కాకుండా ఫిక్స్డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అధిక వసూళ్లకు పాల్పడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ అప్పుల కోసం కేంద్రం చెప్పినట్లు తలాడిస్తూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారని, ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్ లు బిగించి కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టేందుకు జగన్ ప్రభుత్వం సన్నద్ధం కావడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే. అంబానీ ఆదానీ కంపెనీలు స్మార్ట్ మీటర్ల ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశించడం, జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ అదాని కంపెనీకి ప్రజల సొమ్మును ధారాదత్తం చేసే కుట్రలో భాగమేనని బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నదన్నారు.

## మహాధర్నాకు వేలాదిగా తరలి రండి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జీపు జాతద్వారా ప్రచారం...

గోస్పాడు జూన్ 30వ తేదీన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాల్లో జిల్లా రైతాంగం పాల్గొనాలని కోరుతూ గోస్పాడు మండలంలోని గోస్పాడు, జూలపల్లి,, పసులపాడు,యాలూరు గ్రామాల్లో రైతు సంఘం నాయకులు జీపు జాత ద్వారా కరపత్రాలు పంచుతూ, ఈ సందర్భంగా గోస్పాడు లో జరిగిన సభలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి ,రామచంద్రుడు, సురేష్, గోస్పాడు మండల కార్యదర్శి జి. శ్రీనివాసరెడ్డి, కౌలు రైతు సంఘం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ నెల 30వ తేదీన విజయవాడ అకాల వర్షాల వల్ల పంట నష్టం పరిహారం, సున్నా వడ్డీ పావలా వడ్డీ రుణ పరిమితులను మించి ఇవ్వాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా సీటు ప్లస్ 50 ఫార్ములా ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, మధ్య జరార్ల దోపిడీ నుండి రైతాంగం నష్టపోకుండా ప్రభు త్వాలే అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలని, గత సంవత్సరం కురిసిన అధిక, అకాల వర్షాల వల్ల మరియు నకిలీ విత్తనాల వల్ల పడ్డ నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లిం చాలని బీమా సౌకర్యం కల్పించాలని, భూ యజమాని ఒప్పంద పత్రంతో సంబంధం లేకుండా గ్రామ సభ ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని రకాల వసతులు కౌలు రైతులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# కాపు కోసమే...



కాకినాడ, జూన్ 27, జనసేనాని వారాహి విజయ యాత్ర అవిభజిత తూర్పు గోదావరి జిల్లాలో విజయవంతంగా ముగిసిందనే చెప్పాలి. 'వారాహి'ని లేటుగా ప్రారంభించినా రాజకీయవర్గాల దృష్టిని ఆకర్షించడంలో పవన్ కళ్యాణ్ సక్సెస్ అయ్యారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్రతో పోలిస్తే పవన్ యాత్రకు బాగానే స్పందన వచ్చింది. పన్నెండు రోజులపాటు రాజమండ్రి, కాకినాడ, డా.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పలు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. చేనేత, మత్స్యకార, వెనుకబడిన వర్గాలతో పాటు ముస్లింలతో కూడా భేటీ అయ్యారు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోమని గతంలో చేసిన పవన్ ప్రకటనలకు భిన్నంగా 'వారాహి' ముందుకు వెళ్లింది. జనమంతా ఓట్లేసి తనను సీఎం చేయాలని పవన్ రెండో రోజే ప్రకటించడం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిమీద తెలుగుదేశం నాయకులు టీవీ చర్చల్లో మండి పడ్డారు. 'అసెంబ్లీ గేటు దాటలేని వాళ్లు సీఎం ఎలా అవుతారం'టూ నిలదీశారు. ఓ రెండ్రోజుల తర్వాత మళ్లీ పవన్ మాట మార్చారు. తాను గెలుస్తానని ఖచ్చితంగా చెప్పలేనని, అందరూ సంఘటితం కాకపోతే వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తుందని తన భయాన్ని వ్యక్తం చేశారు.తన అభిమానులను ఉత్సాహపరచాలనే ఉద్దేశంతో పవన్ వాడిన భాష కూడా వివాదాస్పదమైంది. తోలుతీస్తా, కింద పడుకోబెడతా, గుండు గీయిస్తా లాంటి పదాలపై సీనియర్ కాపు నాయకుడు ముద్రగడ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన సంధించిన లేఖాస్త్రం కాపుల్లో ఉన్న అనైక్యతను మరోసారి బహిర్గతం చేసింది. పవన్, అతని అభిమానులు ముద్రగడను టార్గెట్ చేయడంతో ఆయన మరోసారి ముప్పయ్ ప్రశ్నలతో మరో బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ ఎపిసోడ్ పూర్తయ్యే సమయానికి రాజకీయాల్లోకి ముద్రగడ రీ ఎంట్రీ ఇస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికల బరిలో దిగితే ఆయన జగన్ పక్షాన చేరుతారనేది బహిరంగ రహస్యం, గోదావరి జిల్లాల్లో ఉన్న కాపు ఓట్లన్నీ తనకే పడాలని, అన్ని సీట్లూ తానే సాధించాలని పవన్ ఆశిస్తున్నారు. అదే విషయాన్ని ఆయన బహిరంగంగా చెప్పారు. కులాలన్నీ సంఘటితంగా ఉండాలని, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. కానీ తన రాజకీయమంతా ఉభయ గోదావరి జిల్లాల చుట్టూనే తిరుగుతోంది. కులం వద్దు అని మాట్లాడుతూ ఆ రెండు జిల్లాల్లో ఉన్న కాపుల ఓట్ల కోసం పవన్ తాపత్రయ పడటం విశేషం. తన మొఖం చూసి తమ కూటమికి ఓటేయాలని, భాజపా విషయం పట్టించుకోవద్దని ముస్లింలతో జరిగిన సమావేశంలో అడగడం గమనార్హం. నూటికి తొంభై శాతం మంది ముస్లింలు భాజపాకు ఓటు వేయరు. గత తొమ్మిదేళ్లలో ముస్లింల విషయంలో భాజపా తీరు పట్ల వాళ్లు పూర్తిగా అసంతృప్తిగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ చెబితే వాళ్లు మారిపోతారా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక్రీబనీ ఇక ఎప్పట్లానే వైకాపాపై ఒంటికాలిపై లేస్తున్నారు జనసేనాని. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని ఆరోపిస్తున్నారు. వైకాపా రౌడీయిజాన్ని జనం భరించలేకపోతున్నారని, ఆ పాలన నుంచి విముక్తి లభించాలని పేర్కొంటున్నారు. 100 మంది సొమ్మును 30, 40 మందికి పంచుతున్నారని ఆయన వైకాపా సంక్షేమ పథకాలను విమర్శించారు. ఎన్నికల్లో ఒంటరి పోరా? తెలుగుదేశంతో కలుస్తారా? అనే విషయంలో కూడా జనసేనాని క్లారిటీ ఇవ్వడం లేదు. లోకేష్ పాదయాత్ర రాయలసీమ దాటిన తర్వాతే వారాహి యాత్ర ప్రారంభమైందన్న ప్రత్యర్థుల ఆరోపణలపై కూడా ఆయన నోరు మెదపడం లేదు. పొత్తుల గురించి పవన్ ఏమీ మాట్లాడకపోయినా, ఎన్నికల సమయానికి తెలుగుదేశంతో కలుస్తారని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలను గురించి ఒక్క విమర్శ చేయకపోవడమే దీనికి నిదర్శనమని చెబుతున్నారు. మొత్తమ్మీద కాపు ఓట్లను ఏకం చేసే ఉద్దేశంతోనే వారాహి యాత్ర సాగుతుండటం ఎవరూ కాదనలేని సత్యం.

# సరోగసి దూడకు పద్మావతి పేరు

తిరుమల, జూన్ 27, దేశంలో తొలిసారిగా పిండ మార్పిడి పద్ధతిలో ఒంగోలు ఆవుకు సాహివాల్ దూడ పుట్టినట్లు టీటీడీ ప్రకటించింది. సాహివాల్ దూడకు పద్మావతిగా నామకరణం చేసినట్లు ఈవో ధర్మారెడ్డి తెలిపారు. దేశంలో తొలిసారిగా పిండ మార్పిడి (సరోగసి ) పద్ధతిలో ఒంగోలు ఆవుకు సాహివాల్ దూడ జన్మించినట్లు టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఆదివారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవో మీడియాతో మాట్లాడుతూ, సీఎస్ జవహర్ రెడ్డి సూచనలతో టీటీడీ, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా దేశావాళీ గోజాతులను అభివృద్ధి చేయాలని గత ఏడాది ఎంఓయూ కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మేలు రకమైన దేశవాళీ గో జాతిని అభివృద్ధి చేసే క్రమంలో ఎస్వీ గో సంరక్షణ శాల లోని మేలు జాతి ఆవుల నుంచి అండం సేకరించి, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలోని ఐవీఎఫ్ ల్యాబ్ లో కృత్రిమంగా పిండాలను అభివృద్ధి చేశారన్నారు . వీటిని టీటీడీ గోశాలలోని ఆవులలో ప్రవేశపెట్టి దేశంలోనే తొలిసారిగా విజయం సాధించినట్లు ఈవో తెలిపారు. ఈ ప్రక్రియలో శనివారం రాత్రి ఒంగోలు ఆవుకు జన్మించిన సాహివాల్ దూడకు పద్మావతి అని నామకరణం చేసినట్లు చెప్పారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ధూప దీప నైవేద్యాలకు, నిత్య కైంకర్యాలకు అవసరమయ్యే పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని దేశవాళీ ఆవుపాల నుంచి ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు ఈవో ధర్మారెడ్డి తెలియజేశారు. ఇందుకోసం ఇప్పటికే 200 దేశీయ గోవులను దాతలు సమకూర్చారని, మరో 300 గోవులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఆవుల ఆరోగ్య పరంగా, అధిక పాల దిగుబడి దిశగా నాణ్యత కలిగిన దాణా తయారీ చేసుకోవడానికి ఇటీవలే గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రారంభించినట్లు చెప్పారు. అదేవిధంగా గోశాలలో రోజుకు సుమారు 3 వేల నుండి 4 వేల లీటర్ల ఆవుపాలను ఉత్పత్తి చేయనున్నట్లు ఈవో తెలిపారు. రోజుకు 60 కేజీల స్వచ్ఛమైన నెయ్యిని సాంప్రదాయ పద్ధతిలో తయారు చేసి స్వామి వారి నిత్య కైంకర్యం, నైవేద్యాలకు వాడేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు టీటీడీ ఉచితంగా గోవులను అందిస్తోందని అన్నారు.గోశాలలో ఉన్న షెడ్లలో మార్పులను చేయడం, ఇసుక తిన్నెలను ఏర్పాటు చేసి గోవులకు సహజ సిద్ధమైన వాతావరణాన్ని కల్పించామని ఈవో ధర్మారెడ్డి తెలిపారు. గోశాలలోనే కాకుండా తిరుపతి పరిసర ప్రాంతాల్లో సేంద్రీయ పద్ధతుల్లో పండించిన పచ్చి మేతను కొనుగోలు చేసేందుకు కలెక్టర్ తో సంప్రదించామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా మెరుగైన ఫలితాలు పొందేందుకు వీలుగా నూతన షెడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ఎస్వీ పశు వైద్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ.. రానున్న 5 సంవత్సరాల్లో 324 మేలు రకమైన సాహివాల్ గోజాతి దూడలను ఉత్పత్తి చేస్తామన్నారు. దీనిలో భాగంగా పిండ మార్పిడి చేసిన ఆవులలో ఇప్పటి వరకు 11 గోవులు గర్భం దాల్చినట్లు తెలిపారు. ఒక ఆవు శనివారం రాత్రి సాహివాల్ పెయ్య దూడకు జన్మనిచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా 10 సాహివాల్ దూడలు జన్మించనున్నాయని తెలియజేశారు. ఇదే కాకుండా లింగ నిర్ధారిత వీర్యాన్ని ఎస్వీ గోశాలలో ఉన్న సాహివాల్, గిర్ గోవులలో కృత్రిమ గర్భధారణ ద్వారా ప్రవేశపెడతామన్నారు . దీనివల్ల సరోగసి చెందే ఆవు లక్షణాలు దూడకు రావని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మేలు రకమైన దేశీయ జాతి గోవులను రైతులకు సబ్సిడీపై అందించవచ్చుని ఆయన వివరించారు

# అప్పుడు అన్న.. ఇప్పుడు తమ్ముడు

విశాఖపట్టణం, జూన్ 27,బయటకి చెప్పకపోయినా చాలామంది తెలుగుదేశం నాయకులకి మెగా బ్రదర్స్ మీద విపరీతమైన కోపం ఉంది. సందర్భానుసారం ఆ కోపాన్ని వ్యక్త పరుస్తుంటారు. దీనికి కారణం లేకపోలేదు. తెలుగు రాష్ట్రాల్లో మెగా బ్రదర్స్ అంటే తెలియని వారుండరు. అందులో చిరంజీవి, పవన్‌కళ్యాణ్ అగ్ర హీరోలుగా రాణిస్తుంటే, నాగబాబు టీవీషోల్లో పాపులర్ అయ్యారు. ఇదంతా కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లోకి రానంత వరకూ మెగా ఫ్యామిలీ పెద్దగా వివాదాల్లో చిక్కుకోలేదు. ప్రశాంతంగా సినిమాలు చేసుకోవడం, బ్లడ్‌బ్యాంక్, సేవా కార్యక్రమాలు అంటూ జనాల్లో అభిమానం సంపాదించుకోవడంలో మెగాస్టార్ బిజీగా ఉండేవారు. సడెన్‌గా 2008 ప్రాంతంలో రాజకీయం అనే పురుగు చిరంజీవి మెదడులో ప్రవేశించింది. అప్పటికే వైఎస్ రాజశేఖరరెడ్డి చేతిలో ఘోరంగా ఓడిపోయిన తెలుగుదేశం ఇంకా పూర్తిగా కోలుకోలేదు. వైఎస్సార్ జలయజ్ఞం వంటి కార్యక్రమాల మీద తీవ్ర ఆరోపణలు చేస్తూ తెలుగుదేశం అనుయాయ మీడియా ఇప్పట్లానే ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ శూన్యత ఉందని, తాను రాజకీయాల్లోకి అడుగుపెట్టడానికి ఇదే సరైన సందర్భమని చిరంజీవి అనుకున్నారు. అప్పుడప్పుడూ మీడియాకు లీకులు ఇస్తూ సస్పెన్స్ మెయింటైన్ చేశారు. మెగాస్టార్ కదా రికార్డుల మీద మోజు తగ్గలేదు.ఎన్టీయార్ పార్టీ స్థాపించిన ఎనిమిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారు కాబట్టి, అంత కంటే తక్కువ సమయంలోనే పార్టీని ఏర్పాటు చేసి అధికారంలోకి వచ్చి కొత్త రికార్డు నెలకొల్పాలని అనుకున్నారు. అక్కడే తప్పటడుగులు మొదలయ్యాయి. ప్రజారాజ్యాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి సంస్థాగత నిర్మాణం లేకుండానే ఎన్నికల రంగంలోకి దిగారు. 17 శాతం ఓట్లు సాధించి 18 సీట్లతో చతికిలబడ్డారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ వ్యతిరేక ఓటును చీల్చి మళ్లీ వైఎస్సార్‌ను ముఖ్యమంత్రిని చేసింది. టీయారెస్ సహా అన్ని ప్రతిపక్ష పార్టీలతో చంద్రబాబు ఓ కూటమి ఏర్పాటు సమష్టిగా పోరాడినా ఒక్క శాతం ఓట్ల తేడాతో కాంగ్రెస్ గెలిచింది. ప్రజారాజ్యం లేకపోతే తెలుగుదేశం 2009లో అధికారంలోకి వచ్చేదని చంద్రబాబు సహా ఆ పార్టీ నేతలంతా తెగ ఫీలయ్యారు. పచ్చ పార్టీ నేతల్లో చిరంజీవి మీద ఆ కోపం అలానే ఉండిపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో పవన్ కళ్యాణ్ పూర్తిగా సమైక్యవాదిగా ఉన్నారు. కేసీయార్, కేటీయార్, కవిత మీద విమర్శలు గుప్పించేవారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆయన కొన్నాళ్లు దీక్ష కూడా చేశారు. కానీ జగన్ అంటే ఉన్న ద్వేషంతో 2014లో చంద్రబాబుకు మద్దతిచ్చారు. బీజేపీ కూడా సపోర్ట్ చేయడంతో చంద్రబాబు అధికారాన్ని చేపట్టారు. 2019లో పవన్ విడిగా పోటీ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ చీలి 2009లో వైఎస్సార్ అధికారంలోకి వచ్చినట్లు 2019లో తాము అధికారంలోకి వస్తామని చంద్రబాబు అనుకున్నారు. పవన్ విడిగా పోటీ చేయడం చంద్రబాబు వ్యూహమేనని వైఎస్సార్ ప్రధాన ఆరోపణ. 2019 ఎన్నికల్లో చంద్రబాబు, లోకేష్ మీద అవినీతి ఆరోపణలు గుప్పించిన పవన్ ఆ తర్వాత ఆ పార్టీ జోలికి వెళ్లలేదు. అయినా కూడా కొందరు తెలుగుదేశం నేతలకు చిరంజీవి మీద పవన్ మీద విమర్శలు మానలేదు. ఆ మధ్య టీడీపీ సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడి కొడుకు విజయ్ చిరంజీవిపై విరుచుకుపడ్డారు. చిరంజీవి ఒక వేస్ట్ ఫెలో అని నోరుపారేసుకున్నారు. ఎనభై లక్షల మంది ఓట్లు వేస్తే, వాళ్ళందరినీ సోనియా గాంధీ కాళ్ల దగ్గర పడేసిన దౌర్భాగ్యుడని చిరంజీవి మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఈ మాటలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అయినా దీనిమీద పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం మరింత సంచలనమైంది. ఇటీవల పాయకరావుపేటలో ఉత్తరాంధ్ర బస్సు యాత్రను ప్రారంభించిన విశాఖపట్నం దేశం నాయకుడు బండారు సత్యనారాయణమూర్తి కూడా చిరంజీవి, పవన్ కళ్యాణ్ మీద నోరు పారేసుకున్నారు. 'ఆ అన్నదమ్ముల వల్లే రెండు సార్లు ఓడిపోయాం' అంటూ ఆయన విమర్శలు చేశారు. 'వాళు గెలవరు, ఇతరులను గెలవనివ్వరు. 2009, 2019లో ఆ ఇద్దరన్నదమ్ముల వల్లే టీడీపీ అధికారాన్ని కోల్పోయిందని ఆరోపించారు. మెగా బ్రదర్స్ వల్ల తాము అధికారంలోకి రాలేకపోయామన్న దుగ్ధ తెలుగుదేశం నేతల్లో ఉంది. కొందరు బయటపడుతున్నారు, మరికొందరు బయటపడటం లేదు.


## అప్రమత్తతే ముఖ్యం... ఫెన్సింగ్ సాధ్యం కాదు

తిరుపతి, జూన్ 27, ఇటీవల అలిపిరి నడక దారిలో చిన్నారిపై చిరుత దాడి దురదృష్టకర ఘటన అని ప్రిన్సిపల్ చీఫ్ అటవీ సంరక్షణ అధికారి మధుసూదనా రెడ్డి అన్నారు. నడక దారికి ఇరువైపుల కంచె నిర్మాణం సాధ్యం కాదని, చీకటి పడ్డాక భక్తులు కొండపైకి గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు. సోమవారం తిరుపతిలోని ఎర్రచందనం గోడౌన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అలిపిరి నడక మార్గంలో చీకటి పడ్డాక గుంపులుగా వెళ్ళాలని భక్తులకు సూచించారు. చిరుత అధికంగా సంచరించే ప్రదేశాల్లో మరిన్ని కెమెరా ట్రాప్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంకా తల్లి చిరుత సంచరిస్తోంది అనడానికి ఆనవాళు లేదని, చిరుత ఇక్కడ సాధారణంగా మనుషులపై దాడి చేయలేదని, చాలా అరుదుగానే ఈ ఘటన జరిగిందన్నారు. నడక దారిని శుభ్రంగా ఉంచాలని కోరారు. భక్తులు భయాందోళనకు గురి కాకుండా కాలి నడకన తిరుమలకు వెళ్ళవచ్చని ఆయన తెలిపారు. తిరుమల అటవీ ప్రాంతంలో ఎన్ని చిరుతలు ఉన్నాయన్న స్పష్టమైన సమాచారం తమ వద్ద లేదన్నారు. అలిపిరి నుంచి కొండపైకి నడకదారికి ఇరువైపులా కంచె నిర్మాణం సాధ్యం కాదని, కొన్ని ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. చిరుతలు స్వేచ్ఛగా తిరిగేలా కొన్ని మార్గాల్లో వాటికి ప్రత్యేక రహదారి నిర్మించే ప్రతిపాదన పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవోలతో చర్చించనున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల కోసం ఎలివేటెడ్ ఎక్స్ ప్రెస్ లు నిర్మించాల్సి ఉందని, చిత్తూరు జిల్లాలో ఏనుగుల బెడదపై కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల అటవీ అధికారులతోనూ ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు. 5400 మెట్రిక్ టన్నులు ఎర్రచందనం అమ్మకాలకు అనుమతి వచ్చిందని, మొదటి విడతలో కొంత విక్రయించామని, రెండవ విడత అమ్మకాలు త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. ఎర్ర చందనానికి విదేశీ డిమాండ్ ఈ మాత్రం తగ్గలేదన్నారు. కొన్నేళ్ల కిందట నల్లమల నుంచి పెద్దపులి శేషాచల అడవుల్లోకి వచ్చినట్లు తమకు ఆనవాళ్లు లభించాయని, ఇటీవల కాలంలో ఇక్కడకు పెద్దపులి వచ్చిన దాఖలాలు లేవని చెప్పారు.అటవీ శాఖ గానీ, టీటీడీ గానీ ఎంత మానిటర్ చేసినా దట్టమైన అటవీ ప్రాంతంలో జరుగుతున్న వాటిని నియంత్రించడం అంత చిన్న విషయం కాదన్నారు. ఇక్కడ జంతువులు స్థిర నివాసం ఏర్పరుచుకుంటున్నాయి. గతానికి ఇప్పుడు పోల్చితే ఏనుగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. న్యూ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే వస్తే జంతువులు ఈజీగా రోడ్లు క్రాస్ చేయడం సాధ్యపడుతుంది. ఏనుగులకు, ఇతర వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరుగుతాయని, వాటిని అన్నిచోట్ల అడ్డుకునే పరిస్థితి ఉండదన్నారు. ప్రతి చోట ఫెన్సింగ్ వేసి వన్య ప్రాణులు స్వేచ్ఛగా వెళ్లకుండా చేయలేమన్నారు. టీటీడీ అధికారులతో చర్చించి చిరుత, ఏనుగులు లాంటి వన్య ప్రాణులు ఫ్రీ పాసింగ్ అయ్యేలా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమని తెలిపారు. జూ పార్కుకు అవసరమైన నిధులను టీటీడీ అందిస్తుంది. కెమెరా ట్రాప్స్ ఏర్పాటు చేసి, తల్లి చిరుతను త్వరలోనే పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలివేస్తామని చెప్పుకొచ్చారు.

# జగన్ బయోపిక్ లో చంద్రబాబు ఎందుకో

### వ్యూహం తప్పిందా

నెల్లూరు, జూన్ 27, గన్ బయోపిక్ ను రెండు భాగాలుగా తీస్తున్న రామ్ గోపాల్ వర్మ తొలి పార్ట్ వ్యూహం టీజర్ ను రిలీజ్ చేశారు. అందులో నేరు చంద్రబాబు పేరు పెట్టి.. ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సన్నివేశాలు పెట్టారని క్లారిటీ వచ్చేసింది. గతంలో ఆర్జీవీ ప్రకటించిన దాని ప్రకారం వ్యూహం సినిమా జగన్ ఇమేజ్ ను పెంచడానికే అనుకున్నారు కానీ.. తర్వాత ప్లాన్ మార్చుకుని చంద్రబాబును టార్గెట్ చేసినట్లుగా తాజా ట్రైలర్ లో ఉందన్న భావన వ్యక్తమవుతోంది. తాను తీయబోయేది బయోపిక్ కాదు ?బయో పిక్ కన్నా లోతైన రియల్ పిక్ అని గతంలో ఆర్జీవీ ప్రకటించారు. బయో పిక్ లో అయినా అబద్దాలు ఉండొచ్చు కానీ ,రియల్ పిక్ లో నూటికి నూరు పాళ్ళు నిజాలే ఉంటాయని ప్రకటించారు. అహంకారానికి , ఆశయానికి మధ్య జరిగిన పోరాటం నుండి "వ్యూహం" కథ వచ్చిందన్నారు. రాజకీయ కుట్రల విషం తో నిండి వుంటుంది .రాచకురుపు పైన వేసిన కారం తో బొబ్బలెక్కిన ఆగ్రహానికి ప్రతికాష్టే "వ్యూహం" చిత్రం అని ఆర్జీవీ ప్రకటించారు. ఆ ప్రకారం టీజర్ చూస్తే.. హెలీకాప్టర్ ప్రమాదంలో రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఈ టీజర్ మొదలైంది. ఆ తరవాత.. ప్రతిపక్షాలు పన్నే వ్యూహాలు, జగన్‌పై సీబీఐ ఎంక్వైరీ, అరెస్ట్? ఇలా టీజర్ సాగుతూ వెళ్లింది. ఇందులో వర్మ కొత్తగా చెప్పిన విషయాలేం లేవు. సంఘటల్ని గ్లోరిఫై చేయడం తప్ప. వర్మ పాత పద్ధతిలోనే జూనియర్ ఆర్టిస్టుల్లాంటి ఫేసుల్ని తెరపైకి తీసుకొచ్చి, సినిమాని చుట్టేసే ప్రయత్నం చేశాడన్న అభిప్రాయం సినిమా విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ గత కొంత కాలంగా పొలిటికల్ బ్యాక్డ్రాప్ లోనే సినిమాలు చేస్తూ వస్తున్నారు. గతంలో 'వంగవీటి' సినిమాను తెరకెక్కించారు. తర్వాత 2019 ఎన్నికలకు ముందు 'లక్ష్మీస్ ఎన్టీఆర్' సినిమాను తీశారు. ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. ఈ మూవీ తర్వాత మళ్లీ కొన్నాళ్ల తర్వాత 'కొండా' అనే పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో ఓ సినిమా చేశారు. ఆ సినిమా వచ్చినట్టు కూడా చాలా మందికి తెలియలేదు. ప్రమోషన్స్ బాగానే చేసినా సినిమా అసలు ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు మళ్లీ వై ఎస్ జగన్ లైఫ్ స్టోరీ బ్యాక్డ్రాప్ లో ఏకంగా రెండు సినిమాలు తెరకెక్కిస్తామని ప్రకటించాడు ఆర్జీవి. మరి ఈ సినిమాలు ప్రేక్షకుల్ని ఎంతమేరకు ఆకట్టుకుంటాయో చూడాలి. ఈ మూవీ లు కూడా గత సినిమాల లాగా ఏమాత్రం బెడిసికొట్టినా అసలకే మోసం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వైఎస్ అభిమానులు. రెండు సినిమాలు పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ ఇతరులతో తీయిస్తారని.. జగన్ బయోపిక్‌ను మాత్రం ఆయన స్వయంగా దర్శకత్వం చేస్తారని.. జగన్ కు ఎలివేషన్లు ఇచ్చేలా ఈ సినిమ ఉంటుందన్న అభిప్రాయం వినిపించింది. బయోపిక్ కాదు రియల్ పిక్ అని చెప్పడం ద్వారా జగన్మోహన్ రెడ్డి జీవితాన్ని తెరకెక్కిస్తున్నట్లుగా చెప్పారు కానీ.. అందులో చంద్రబాబుకు ప్రాధాన్యం ఇవ్వడం.. ఆయనను విలన్ గా చూపిస్తారని స్పష్టమవుతోంది. ఈ సినిమా వచ్చే ఎన్నికల ముందు రిలీజ్ చేసే అవకాశం ఉంది. స్వయంగా వైఎస్ఆర్‌సీపీ అధినేత , సీఎం జగన్ ఆసక్తితో నిర్మిస్తున్నారు కాబట్టి బడ్జెట్ సమస్య రాదని.. ఖచ్చితంగా రిలీజ్ అవుతుందని అంచనా వేస్తున్నారు.



# భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు పివి.నరసింహారావు



భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు పివి.నరసింహారావు.పీవీ గా ప్రసిద్ధుడైన ఆయన బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి. 1957లో మంథని నుండి శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం. తెలంగాణ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించాడు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలుపెట్టాడు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు అతనును దత్తత తీసుకోవడంతో అప్పటినుండి పాములపర్తి వేంకట నరసింహారావు అయ్యాడు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడాడు. దీంతో తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అతనును బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుడి ఇంట్లోనే ఉంటూ 1940 నుండి 1944 వరకు ఎల్లెల్బీ చదివాడు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు ల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నాడు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెసు పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెసు నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పనిచేసాడు. 1951లో అఖిల భారత కాంగ్రెసు కమిటీలో సభ్యుడిగా స్థానం పొందాడు. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా

**-పివి మన తెలంగాణ ఠీవి**

**-పివి కి భారతరత్న వెంటనే ప్రకటించాలి**

**-నేడు ఆయన జయంతి**

నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అప్పుడే చల్లారింది. ముఖ్యమంత్రిని మార్చడమనేది కాంగ్రెసు పార్టీ ముందున్న తక్షణ సమస్య. తెలంగాణా ప్రజల, ఉద్యమనేతల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణా ప్రాంత నేతను ముఖ్యమంత్రిగా ఎంపిక చెయ్యడమనేది అనివార్యమయింది. తెలంగాణా ప్రాంతం నుండి ముఖ్యమంత్రి పదవి ఆశించే వారు తక్కువేమీ లేరు. వివాదాల జోలికి పోని ఆయన వ్యక్తిత్వం, పార్టీలోని ఏ గ్రూపుకూ చెందని ఆయన రాజకీయ నేపథ్యం ఆయనకు 1971 సెప్టెంబర్ 30 న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి. ప్రధానమంత్రిగా పీవీ కి ప్రధానమంత్రి పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చెయ్యకుండా, దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాడు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీకి నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనపడ్డాడు. దాదాపుగా వానప్రస్థం నుండి తిరిగివచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుండి గంగుల ప్రతాపరెడ్డిచే రాజీనామా చేయించి, అక్కడి ఉప ఎన్నికలో గెలిచి, పీవీ లోక్‌సభలో అడుగుపెట్టాడు. సాటి తెలుగువాడు ప్రధాని అవుతున్నాడని నంద్యాల పార్లమెంట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికలలో ఎన్.టి.రామారావు ఆయనపై తెలుగు దేశం అభ్యర్థిని పోటీలో పెట్టలేదు. అయితే ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి అది చాలా క్లిష్టసమయం. ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేని పరిస్థితి. సహజ సిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు ఈ క్లిష్టసమయంలో తోడ్పడ్డాయి. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో నెహ్రూ, గాంధీ కుటుంబంబాల బయటి మొదటి వ్యక్తి, పీవీయే. మైనారిటీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం ఆయన రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనం. అందుకే ఆయన్ని అపర చాణక్యుడు అని అన్నారు. తన ఆత్మకథ రెండో భాగం వ్రాసే ఉద్దేశం ఆయనకు ఉండేది. ఆ కార్యం నెరవేరకుండానే, 2004, డిసెంబర్ 23 న పి.వి.నరసింహారావు కన్నుమూసాడు.

# పేద విద్యార్థుల కోసం ఎంతో కృషి

**ఎఫ్ఆర్డీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్**

నాగర్ కర్నూల్ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతు పేద విద్యార్థులకు ఎంతో అండగా ఉండి విద్యార్థుల చదువు కోసం వివిధ హాస్టల్లో చేర్పించి వారిని ఆదుకుంటున్నా ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, వారి సొంత డబ్బులతో కష్ట పడి వారి కోసము హాస్టల్లో చేర్పిస్తూ ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు కూడాబాలల హక్కులపై పనిచేస్తున్నారు. గత 2000-2003 సంవత్సరంలో మామిడిపూడి వెంకటయ్య ఫౌండేషన్ లో గ్రామం మోబులేజర్ గా దత్తారం, జీలుగుపల్లి గ్రామాలలో బాల కార్మికుల కోసం , ఇల్లు తిరిగి వారికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని పాఠశాలలో చదివించే విధంగా కృషి చేశారు..2003-2006 వరకు శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆర్ బి సి, ఎస్ సి ఎల్ పి, కేంద్రాలు నిర్వహించి పేద విద్యార్థులకు చేరదీయడం జరిగింది.2006 ఏప్రిల్ నుండి 2023 ఏప్రిల్ వరకు పానుగల్, పెద్దకొత్తపల్లి, లింగాల, మండలాలలో మండల కోఆర్డినేటర్ గా సామాజిక కార్యకర్తగా పనిచేస్తూ , గ్రామాలలో సమావేశాలు సదస్సులు ఏర్పాటు చేసి బాలల హక్కుల కోసం కృషి చేశారు. బాల్య వివాహాలు ,బాల కార్మికులు, అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, తదితర విషయాలపై పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతం చేసి ముందుకు వస్తున్నారు.2007లో పానుగల్ మండలం నిజమాబాద్ గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులు లేకపోవడంతో అప్పుడు ఉన్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఉషారాణి దగ్గరికి తీసుకువెళ్లి వారిని చేరదీసి రెడ్ క్రాస్ సొసైటీలో చేర్పించడం జరిగింది. కలెక్టర్ ఉషారాణి కూడా శ్రీనివాస్ యాదవ్ కు అభినందించార. ఇంతే కాకుండ వందల మంది నిరుపేద పిల్లలను బడి బయటి పిల్లలను చేరదీసి వివిధ హాస్టల్లో చేర్పించడం జరిగింది. అదేవిధంగా లింగాల మండలం మారుమూల గ్రామాలైన ఎర్ర పెంట, శ్రీరంగాపూర్, తదితర గ్రామాలలో గిరిజన కుటుంబాల పిల్లలకు చేయూతలందిస్తూ కృషి చేశారు. అనంతరం 2012లో ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ తను సొంతంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుండి కూడా నేటి వరకు బాలల హక్కులపై పనిచేస్తూ వస్తున్నారు. మంగళవారం సురాపూర్ గ్రామంలో తల్లిదండ్రులు లేనటువంటి పిల్లలతో మరియు నిరుపేద కుటుంబాల పిల్లలకు నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందుకు తీసుకువెళ్లి వారికి వివిధ పాఠశాలలో హాస్టల్లో వసతులు కల్పించడం జరిగింది. నిరుపేద కుటుంబాలకు ఎంతో అండగా ఉండి బాలల హక్కుల పై నిరంతరం శ్రమించి పనిచేస్తున్న శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మరోసారి మలమూత్ర విసర్జన ఘటన.. వ్యక్తి అరెస్ట్

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా గత కొన్ని రోజులుగా తరచూ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటూనే ఉంది. ఇటీవల మూత్ర విసర్జన ఘటనలతో తరచూ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకుంది.ముంబై నుంచి ఢిల్లీ వెళుతున్న ఓ ఎయిర్ ఇండియా విమానంలో ఓ ప్రయాణికుడు తన సీట్లోనే మలమూత్ర విసర్జన చేశాడు. జూన్ 24న ఏఐసీ 866



విమానంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సీటు నంబర్ 17ఎఫ్‌లో ప్రయాణిస్తున్న రామ్ సింగ్ అనే వ్యక్తి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు చెప్పారు. విమానంలోని 9వ వరుసలో కూర్చున్న అతడు సీటులో మలమూత్ర విసర్జన చేయడంతో పాటు ఉమ్మివేశాడు. అతడి తీరుతో తోటి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. అనంతరం సిబ్బందికి ఫిర్యాదు చేశారు.దీంతో విమాన సిబ్బంది అతడిని హెచ్చరించి.. ఇతర ప్రయాణికులకు దూరంగా కూర్చోబెట్టారు. విమానం ఢిల్లీలో ల్యాండ్ అవగానే సెక్యూరిటీ సిబ్బంది సదరు వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు అతనిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# నేడు అంతర్జాతీయ పేదల దినోత్సవం

ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. పేదల జీవితాలు మాత్రం మారలేదు. వీరి పరిస్థితిలో ఏ మార్పు కానరాలేదు. చాలీ చాలని ఆదాయం, కూడు, గూడు వంటి ఇతరత్రా సమస్యలతో జీవితాలను వెల్లదీస్తున్నారు. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ తదితర వసతులను పొందలేని పరిస్థితిని పేదరికం అనవచ్చు. మనిషి తీసుకునే పౌష్టికాహారం ఆధారంగా పేదరికాన్ని గుర్తించవచ్చు. రోజుకు 2,250 కేలరీల ఆహారాన్ని తీసుకోని వారిని పేదలుగా ప్రభుత్వం గుర్తించింది. పౌష్టికాహారం అందని వారిని పేదలుగా గుర్తించినట్లయితే మన దేశంలో కోట్లాది మంది పేదలు ఉన్నట్లు నిర్ధారించవచ్చు. ఎన్ఎస్ఎస్ఓ పేదరికపు అంచనాలప్రకారం 2011-12లో మొత్తం జనాభాలో 21.9 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. ఇందులో గ్రామీణ పేదల శాతం 25.7, పట్టణ పేదల శాతం 13.7. కామన్వెల్త్ కామన్ హంగర్ అనే సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సరైన తిండి, పౌష్టికాహారం లభించని కారణంగా బరువు తక్కువగా పుడుతున్న పిల్లల్లో అత్యధిక శాతం భారత్‌లోనే ఉన్నారని తేలింది.దేశంలోని పిల్లల్లో 43శాతం బరువు తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.5సంత్సరాల లోపు పిల్లలు 7కోట్ల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని సేవ్ చిల్డ్రన్ అనే సంస్థ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఆకలితో అలమటించే వారు అత్యధికంగా ఉన్న ప్రపంచంలోని 88 దేశాలలో మన దేశానిది 66వ స్థానం. అయితే ప్రభుత్వాలు వీటికి సమ్మతించకుండా దేశంలో పిల్లలందరికీ వివిధ పథకాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని సొంత డబ్బాలు కొడుతున్నాయి. పౌష్టికాహారం అందకపోవడంతో గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు, మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు అనేక సర్వేలు చెపుతున్నాయి. కాగా 2011లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) మన దేశంలో 53.7శాతం లేదా 61.2కోట్ల మంది పేదలు ఉన్నట్లు అంచనా వేసింది. దీని ప్రకారం మన దేశంలోనే పేదలు ఎక్కువగా ఉన్నట్లు అర్థమవుతుంది. అయితే మన ప్రభుత్వాలు పేదరికాన్ని తక్కువగా చూపుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేయని వారు స్వంత భూమి, ద్విచక్రవాహనం, విద్యుత్ కనెక్షను లేనివారు పేదలుగా గుర్తింపబడు తున్నారు. తెలుపు రంగు రేషన్‌కార్డు ఉన్న వారు దారిద్ర్యరేఖకు దిగువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తిస్తున్నా ఇప్పటికీ రేషన్‌కార్డు లేని వారు అనేక మంది ఉన్నారు. 1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు దేశ జనాభా 34కోట్లు. అయితే ప్రస్తుతం మన దేశంలో పేదలు అప్పటి జనాభా కంటే ఎక్కువగానే ఉన్నట్టు ఓ సర్వే చెపుతుంది. మరో సర్వే ప్రకారం దేశంలో కోటీశ్వరుల సంఖ్య నానాటికీ పెరిగి పోతుండ గా పేదలు మాత్రం పేదలు గానే మిగిలి పోతున్నారన్న వాస్తవాలు ఆందోళనలు కలిగిస్తున్నాయి.

# సంవత్సరం కి 20 రూ చెలిస్తే రెండు లక్షల భీమా

**అచ్చంపేట్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ భూపాల్ రెడ్డి**

నాగర్కర్నూల్ సంవత్సరం కి 20 చేస్తే రెండు లక్షల భీమ సౌకార్యం ఉంటుందని అచ్చంపేట్ డిసిసి బ్యాంక్ మేనేజర్ బూపాల్ రెడ్డి అన్నారుమంగళవార సురపూర్ రైతువేదికలో రైతులకు పిఎ సి అంబట్ పల్లి అధ్వర్యం లో ఏర్పాటుచేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ 18 -70 సంవత్సరాలలోపు ఉన్నవారికి ఖాతా తీసుకుంటే సంవత్సరానికి ?20 చెల్లిస్తే ఇన్సూరెన్స్ ఎలాంటి ప్రమాదతో మరణించిన రెండు లక్షల భీమ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 18-50 వయసు వారు 436 రూపాయలు చెల్లిస్తే అనారోగ్యంతో మరణిస్తే రెండు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు రెన్యువల్ చేయాలని సూచించారు. అదేవిధంగా రెండున్నర ఎకరాలు ఉన్న ప్రతి రైతు బర్రెలు గొర్రెలు కోసం ఆరు లక్షల పైన ఎల్టి లోన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఇల్లు లేని వారు ఉంటే భూమి కలిగి ఉండి ఉన్నవారికి ఎల్టి లోన్స్ 10 లక్షలు వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ కంప్లీట్ అయినవారు పై చదువుల కోసం ఎల్టి లోన్స్ కావలసినవారు భారతదేశంలో చదివే వారికైతే రేపు 10 లక్షల లోపు, ఇతర దేశాలకు చదువు కోసం వెళ్లిన వారికి అయితే 25 లక్షల వరకు ఎల్టి లోన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గోల్డ్ లోన్స్ కూడా ఇవ్వడం జరుగుతుంది ఒక తుల 35 వేల దాకా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ కార్యాలయం సీఈవో పాండు. డైరెక్టర్ నరసింహ, అచ్చంపేట డిసిసిబి బ్యాంకు సూపర్వైజర్ మోహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**యువత మత్తుకు బానిసలు కావద్దు**

**జిల్లా సంక్షేమ అధికారి నరేష్**

జగిత్యాల

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని,బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి నరేష్ సూచించారు.సీనియర్ సిటీజన్స్,దివ్యంగులు,ట్రాన్స్ జెండర్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వరకు పద్మనాయక కల్యాణ మండపంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సదస్సు నిర్వహించారు. ఉదయం వివేకానంద మినీ స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన సదస్సులో నరేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు దారులల్లో వెల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వలన ఆరోగ్య,ఆర్థిక సమస్యలు చుట్టు ముడతాయన్నారు.బానిసలైన వారిని మానసిక వైద్యుల వద్ద చికిత్స చేయించాలన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల తయారీదారులు,రవాణా చేస్తున్న వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలను పదును చేయాలన్నారు.ప్రసార మాధ్యమాల్లో ఆల్కహాల్,గుట్కా,సిగరెట్,జర్దా తదితరాలికి సంబంధించిన ప్రకటనలను పూర్తిగా నిషేధించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్ ,డిఎస్డీవో రాజ్ కుమార్,ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి,జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణా రెడ్డి ,డిసిపివో హరీశ్, ఫీల్డ్ అధికారులు పాదం తిరుపతి,కొండయ్య,సామాజిక కార్యకర్త రాంచంద్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎయిర్ పోర్టులో నకిలీ కస్టమ్స్ ఆఫీసర్లుగా వచ్చి 4 లక్షలు దోచుకున్న వైనం..




న్యూఢిల్లీ: సౌదీ అరేబియా నుండి భారత్ వచ్చిన మహమ్మద్ సులేమాన్ ను కస్టమ్స్ ఆఫీసర్లమని చెప్పి ఇద్దరు ఆగంతకులు అతను కష్టపడి సంపాదించిన సొమ్ము మొత్తాన్ని దోచుకుని నడిరోడ్డుపై వదిలేశారు.దిక్కుతోచని స్థితిలో సులేమాన్ ఢిల్లీ పోలీసులను ఆశ్రయించాడు.ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ ప్రకారం.. రాజస్థాన్లోని అజ్మీర్ కు చెందిన మొహమ్మద్ సులేమాన్ సౌదీ అరేబియాలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ సంపాదించుకునే సామాన్యుడు. చాలాకాలం తర్వాత భారత్ వచ్చిన సులేమాన్ కు ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో అడుగు పెడుతూనే ఇద్దరు వ్యక్తులు బురిడీ కొట్టించారు.తమను తాము కస్టమ్స్ అధికారులుగా పరిచయం చేసుకున్న ఆ ఇద్దరూ అక్కడి నుండి అతడిని నేరుగా పార్కింగ్ ఏరియాకు తీసుకువెళ్లారు. ఈ క్రమంలోనే సులేమాన్ నుండి పాస్ పోర్టు సహా అన్ని వస్తువులను లాక్కున్నారు దుండగులు. అక్కడి నుండి కారులో మహిపాల్ పూర్ వైపుగా తీసుకెళ్లి మార్గమధ్యలో ఒక నిర్మానుష్య ప్రాంతంలో ఆపి.. ఈ ఫోన్ ఎక్కడిది? ఈ కరెన్సీ నీకెలా వచ్చిందని ప్రశ్నించి సులేమాన్ ఫోన్ తోపాటు అతని వద్దనున్న 19000 సౌదీ రియాద్లు(4.15 లక్షలు), రూ.2000 నగదును దోచుకున్నారు.నిలువుదోపిడీ పూర్తయిన తర్వాత దుండగులు సులేమాన్ ను కార్లో తీసుకెళ్లి జనసంచారం లేనిచోట దింపేసి ఉన్నతాధికారులతో తిరిగి వస్తామని చెప్పి వెళ్లిపోయారు. అప్పటికి గాని జరిగిందేంటో అర్థం కాని సులేమాన్ లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు.


# మాంగళ్యాన్ని నిష్ఠతో చేసేది స్వర్ణకారులే

**-స్వర్ణకార సంఘం నేతల పిలుపు**

పెద్దపలిహిందూ వివాహ సాంప్రదాయంలో అతి ప్రాముఖ్యత గల మాంగళ్యాన్ని ఎంతో నిష్టతో తయారు చేసేది స్వర్ణకారులేనని పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మ ణ పురోహిత సంఘం, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు స్పష్టం చేశారు. వివాహ సమయంలో వరుడు వధువు మెడలో కట్టే మంగళసూత్రం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్పోరేటు షోరుములు చేస్తున్న ప్రకటనలను చూసి ప్రజలు రెడీమేడ్ మాంగళ్యాల ను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్న వారు కేవలం స్వర్ణకారులు మాత్రమే హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ నాణ్యమైన మాంగళ్యాలను తయారు చేస్తారని తెలిపారు. సాంప్రదాయలకు విరుద్ధంగా మంగళ్యాలను తయారు చేసే వారికి దూరంగా ఉండాలని కోరారు.

# రెండోరోజు ఖాతాల్లోకి రూ.1278కోట్లు.. కొనసాగుతున్న రైతులబంధు నిధుల విడుదల..!

వానాకాలం పంటకు సంబంధించి రైతుబంధు పంట సాయం పంపిణీ సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. నిధుల విడుదల మంగళవారం సైతం కొనసాగింది. రెండో రోజు రూ.1,278 కోట్ల నిధులను 16.98లక్షల మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేసింది. ఇప్పటి వరకు రెండు రోజుల్లో రెండురోజుల్లో 39,54,138 మంది రైతుల ఖాతాల్లో రూ.1,921



కోట్లు జమయ్యాయి. 38.42లక్షల ఎకరాలకు అంది రైతుబంధు సాయం అందింది. రైతుబంధు ద్వారా తెలంగాణలో సాగు విప్లవం కొనసాగుతుందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పంటలకు సాగునీరు అందించడంతో పాటు వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇస్తుందని, రైతుబంధు సహాయం అందిస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. వానాకాలం పంటకు సంబంధించి 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయం జమ చేయనున్నది. ఈ సారి కొత్తగా 1.5లక్షల మంది పోడు రైతులకు సైతం ప్రభుత్వం రైతుబంధు అమలు చేస్తున్నది. ఈ సారి మొత్తంగా 1.54కోట్ల ఎకరాలకు రూ.7,720.29కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమవనున్నాయి.

# పోలీస్ స్టేషన్ ఎదుట విషం తాగిన రైతు

మదనపల్లె మహిళ వేధిస్తోందని పోలీస్ స్టేషన్ ఎదుట రైతు విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. అన్నమయ్యజిల్లా మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం పోలీస్ స్టేషన్ ఎదుట ఘటన జరిగింది. రామసముద్రంలో మండలంలోని కాప్పల్లికి చెందిన రైతు రాజప్ప (45)కు ఇవ్వవలసిన డబ్బు కళావతిని అడగడంతో ఆమె తప్పుడు ఫిర్యాదు చేసిందని రాజప్ప ఆరోపణ. తనను కళావతి వేధింపులకు గురిచేస్తోందని మనస్థాపం చెందాడు. ఆమెపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళి న రైతుకు పోలీసుల నుంచి చేదు అనుభవం ఎదురయిందని అంటున్నాడు.

# సిగరెట్ తాగడం వల్ల పురుషుడి స్పెర్మ్ కౌంట్ మరియు తండ్రి అయ్యే సామర్థ్యంపై ప్రభావం చూపుతుందా?



సిగరెట్ వ్యసనం పురుషుల స్పెర్మ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? సిగరెట్ తాగే అలవాటున్న వారు నిజంగా తండ్రి కావడానికి ఇబ్బంది పడతారా. సిగరెట్ తాగడం వల్ల పురుషుడి స్పెర్మ్ కౌంట్ మరియు తండ్రి అయ్యే సామర్థ్యంపై ప్రభావం చూపుతుందా. సిగరెట్ తాగడం వల్ల మీ ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని మీకు తెలుసా. ఇది మీ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపడమే కాకుండా, స్పెర్మ్ కౌంట్‌ను తగ్గించే అవకాశం కూడా ఉంది. పురుషులు ఎక్కువగా సిగరెట్లు తాగితే అది పురుషులలో వంధ్యత్వ సమస్యలను కలిగిస్తుందని చాలా మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అటువంటి పరిస్థితిలో, తండ్రి అయ్యే పురుషుల సామర్థ్యం కూడా ప్రభావితమవుతుంది. కాబట్టి సిగరెట్ మీ లైంగిక జీవితాన్ని ఎలా పాడు చేస్తుందో తెలుసుకోవడానికి ప్రయత్నిద్దాం. శివసత్తులు అంటే ఎవరు? వారి ప్రాముఖ్యత ఏంటో తెలుసా?ఃనీనిజీశ్రీబీ 2023: శివసత్తులు అంటే ఎవరు? వారి ప్రాముఖ్యత ఏంటో తెలుసా? యోగా చేయండి, ఆరోగ్యంగా ఉండండి సిగరెట్ తాగడం యువతలో మెల్లమెల్లగా ఫ్యాషన్‌గా మారుతోంది. సిగరెట్ ఆరోగ్యానికి హానికరం మరియు అనేక రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అందరికీ తెలుసు. అయితే క్యాన్సర్ రాకముందే, మీ వైవాహిక జీవితాన్ని పాడుచేయడంలో సిగరెట్ పెద్ద పాత్ర పోషిస్తుందని మీకు తెలుసా? అవును, అది స్త్రీ అయినా లేదా పురుషుడైనా, సిగరెట్ వారి లైంగిక జీవితంపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కానీ ఇది పురుషులకు మరింత హానికరం. చాలా మంది ఆరోగ్య నిపుణులు సిగరెట్లను ఎక్కువగా తాగడం వల్ల పురుషులలో వంధ్యత్వానికి కారణమవుతుందని నమ్ముతారు, ఇది పురుషులు తండ్రులుగా మారే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. పురుషుల లైంగిక జీవితానికి సిగరెట్ వ్యసనం ఎంత ప్రమాదకరమో మరియు అది నిజంగా తండ్రిగా మారడంలో సమస్యలను కలిగిస్తుందా? సిగరెట్ తాగడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది పురుషులకు తండ్రిగా మారడంలో అతిపెద్ద పాత్ర వారి స్పెర్మ్. స్పెర్మ్ ఆరోగ్యంగా ఉంటే, ఆడ గుడ్డును ఫలదీకరణం చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ సిగరెట్ తాగడం వల్ల పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుందని ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు చేసిన అనేక పరిశోధనలు చెబుతున్నాయి. ఇది కాకుండా, స్పెర్మ్ నాణ్యత క్షీణిస్తుంది, వాటి ఆకారం క్షీణిస్తుంది మరియు చలనశీలత తగ్గుతుంది, దీని కారణంగా పురుషులలో వీర్యం ఉత్పత్తి అవుతుంది, కానీ వాటిలో తక్కువ స్పెర్మ్ ఉంటుంది మరియు నాణ్యత కూడా మంచిది కాదు. అందువల్ల, ఒక వ్యక్తి చాలా కాలం పాటు సిగరెట్ తాగితే లేదా ఎక్కువ సిగరెట్లు తాగితే, ఈ వ్యసనం అతని పితృత్వానికి ఆటంకం కలిగించే ప్రతి అవకాశం ఉంది. ఈ రాశుల వారి ప్రేమ నిజమైనది కాదు... తమ ప్రేమను ఎవరూ చెడగొట్టకపోయినా, వారే పాడు చేసుకుంటారు. ఈ రాశుల వారి ప్రేమ నిజమైనది కాదు... తమ ప్రేమను ఎవరూ చెడగొట్టకపోయినా, వారే పాడు చేసుకుంటారు. సిగరెట్ స్పెర్మ్‌ను ఎలా ప్రభావితం చేస్తుంది? పరిశోధన ప్రకారం, సిగరెట్లు తాగడం వల్ల స్పెర్మ్ నాణ్యత మరియు ఏకాగ్రత 23% వరకు తగ్గుతుంది. సిగరెట్ వ్యసనం స్పెర్మ్ యొక్క ఆకౌం దెబ్బతింటుంది, ఇది గుడ్డును ఫలదీకరణం చేయకుండా స్పెర్మ్ నిరోధిస్తుంది. సిగరెట్ తాగే అలవాటు వల్ల శరీరంలోని అనేక రకాల హార్మోన్ల సమతుల్యత కూడా దెబ్బతింటుంది. ఈ హార్మోన్ల అసమతుల్యతలు ఒక మనిషి తండ్రి అయ్యే అవకాశాలను కూడా మరింత దిగజార్చుతాయి. సిగరెట్ తాగడం వల్ల మీ స్పెర్మ్ ఆకారాన్ని మార్చవచ్చు, ఇది ఈత కొట్టడం మరియు గుడ్డును చేరుకోవడం కష్టతరం చేస్తుంది. నిరంతర ధూమపానం కారణంగా, పురుషుల వీర్యంలో చాలా తక్కువ ఆరోగ్యకరమైన స్పెర్మ్ మిగిలి ఉంటుంది, ఇది తండ్రి అయ్యే అవకాశాలను తగ్గిస్తుంది. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చుటాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు పరిశోధన ప్రకారం, సిగరెట్ తాగేవారిలో స్పెర్మ్ యొక్క కదలిక (ఈత వేగం) కూడా 13% తగ్గుతుంది. దీని కారణంగా ఫలదీకరణం పూర్తికాదు మరియు పురుషులు తండ్రిగా మారే అవకాశం లేకుండా పోతుంది. అంతే కాదు, సిగరెట్ వ్యసనం పురుషుల లైంగిక జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల పురుషాంగంలో ఉద్దీపన లేకపోవడం, శీఘ్ర స్కలనం, పురుషాంగం దృఢత్వం లేకపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. సిగరెట్లు మరియు స్పెర్మ్ ఆరోగ్యం ధూమపానం మానేసిన తర్వాత ఎన్ని రోజుల్లో ప్రతిదీ సాధారణమవుతుంది? పరిశోధనల ప్రకారం, సిగరెట్‌లకు అలవాటు పడిన వ్యక్తులు మరియు పైన పేర్కొన్న సమస్యలు ఉన్నవారు, వారు ధూమపానం మానేస్తే, వారి లైంగిక జీవితం మరియు సంతానోత్పత్తి అవకాశాలు సాధారణంగా ఉంటాయి. కానీ సిగరెట్ పూర్తిగా మానేసిన 3 నెలల తర్వాత, దాని ప్రభావం మీ స్పెర్మ్‌పై కనిపించడం ప్రారంభిస్తుందని మరియు కొన్నిసార్లు సమస్య పూర్తిగా ముగియడానికి సంవత్సరాలు పట్టవచ్చని వైద్యులు అంటున్నారు. అందుకే వైవాహిక జీవితాన్ని బాగా ఎంజాయ్ చేయడానికి, తండ్రి కావాలంటే ఈరోజు నుండే సిగరెట్ అలవాటు పూర్తిగా మానుకుంటే మంచిది.

# రాష్ట్రవ్యాప్తంగా దంచి కొడుతున్న వానలు.. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించండి



రాబోయే ఐదు రోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. 24 గంటల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. పగలు సాధారణ పరిస్థితి ఉన్నప్పటికీ సాయంత్రానికి వాతావరణం మారి వాన కురుస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడుతున్నట్లు చెప్పింది. ఐదు రోజుల పాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని వెల్లడించింది. వానలు వస్తున్నాయంటే రోగాలు కూడా చుట్టుముడతాయి. ఈ వర్షాలతో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి, ఆరోగ్యంగా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం. గ్యాస్ తెగ ఇబ్బంది పెట్టేస్తోందా..వెంటనే మీ కిచెన్ లో ఉండే వీటిని వాడండి, గ్యాస్ నుండి తక్షణ ఉపశమనం పొందండి..!గ్యాస్ తెగ ఇబ్బంది పెట్టేస్తోందా..వెంటనే మీ కిచెన్ లో ఉండే వీటిని వాడండి, గ్యాస్ నుండి తక్షణ ఉపశమనం పొందండి..! 1. రోగనిరోధక శక్తి పెంచుకోవాలి: రోగ నిరోధక శక్తి లేకపోవడం వల్ల వర్షాకాలంలో వ్యాధులు, ఇన్ఫెక్షన్లు వస్తాయి. అలాగే వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల దగ్గు, జలుబు, జ్వరం వచ్చే అవకాశం ఉంటుంది. వెల్లుల్లితో చేసిన సూప్ లు తాగడం, అల్లం టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. 2. కాచిన నీటిని తాగాలి: వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువ. కాబట్టి కాచి వడపోసిన నీటిని తాగడం మంచిది. అంటువ్యాధులు రాకుండా ఉండటానికి ఇది ప్రభావవంతమైన చిట్కా. 3. పాల ఉత్పత్తులు తీసుకోవాలి: వర్షాకాలంలో పాలు తీసుకోవడం వల్ల కొంత మందిని అజీర్తి సమస్య వేధిస్తుంది. బదులుగా ఇతర పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఈ ఉత్పత్తులు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఓఎబిష్ట్రబ ఒనిట ఈజీఃబిబ: బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే!ఓఎబిష్ట్రబ ఒనిట ఈజీఃబిబ: బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే! 4. హెర్బల్ టీలు తాగాలి: హెర్బల్ టీల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. మెరుగైన ఆరోగ్యం కోసం హెర్బల్ టీలు తాగడం అలవాటు చేసుకోవాలి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. తద్వారా రోగాల నుంచి దూరంగా ఉండొచ్చు. 5. పండ్లు తినాలి, కానీ..: సీజనల్ ఫ్రూట్స్ తప్పకుండా తినాలి. అయితే వర్షాలు మొదలైన తర్వాత పుచ్చకాయ తినవద్దు. అయితే ఆపిల్, దానిమ్మ, బెర్రీల వంటివి తినడం మంచిది. 6. స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండండి: మసాలా ఆహారం నోటికి మంచి రుచిగా ఉంటుంది. అందుకే చాలా మంది స్పైసీ ఫుడ్స్ తినడానికి ఇష్టపడతారు. వర్షాలు పడుతున్నప్పుడు స్పైసీ ఫుడ్స్ తినడం వల్ల చర్మ అలెర్జీలు, చికాకు వచ్చే అవకాశం ఉంది. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చుటాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు 7. నీరు నిలవకుండా చూసుకోవాలి: పూల కుండీల్లో, పాత టైర్లు, ట్యాంకులు, పగిలిపోయిన సీసాలు, వాటర్ సీసాల్లో నీరు నిలిచే అవకాశాలు ఉంటాయి. అలా నీరు నిలవకుండా జాగ్రత్త పడాలి. అలా నీరు నిలిచిపోతే అవి దోమలు సహా ఇతర సూక్ష్మక్రిములకు ఆవాసంగా మారుతాయి. 8. దోమలకు దూరంగా ఉండాలి: వర్షాకాలం మొదలైందంటే.. దోమలు పెరిగిపోతాయి. కాబట్టి ఇంటి తలుపులకు, కిటికీలకు నెట్స్ బిగించుకోవాలి. అలాగే మస్కిటో రిపెల్లెంట్స్ వాడాలి. దోమలు చాలా రోగాలకు కారణం అవుతాయి. 9. వెంట గొడుగు, రెయిన్‌కోట్‌లు ఉంచుకోవాలి: బయటకు వెళ్లినప్పుడు వర్షం పడితే తడవాల్సి వస్తుంది. అందుకే

## ఆంధ్రా రుచులు: నోటికి పుల్లపుల్లగా..కమ్మగా..రుచికరంగా గోంగూర చికెన్

ఆంధ్రా రుచులు: ఈ వారాంతంలో వేరే చికెన్ రిసిపిని తయారు చేయాలని చూస్తున్నారా? అప్పుడు ఆంధ్రా స్టైల్ గోంగూర చికెన్‌ని తయారు చేసుకోండి. ఇది కొంచెం పుల్లపుల్లగా..కారంగా..రుచిగా వెరైటీ టేస్ట్ ను మీకు అందిస్తుంది. ఎప్పుడూ ఒకే స్టైల్ కూరలు కాకుండా ఇలా డిఫరెంట్ గా చేసుకోవడం వల్ల మరో రెండు ముద్దలు ఎక్కువ లాగించవచ్చు. గోంగూర చికెన్ చాలా రుచిగా ఉంటుంది. ఈ గోంగూర చికెన్‌ని అన్నం, చపాతీతో తింటే చాలా అద్భుతంగా ఉంటుంది. ఆంధ్రా స్టైల్ లో గోంగూర చికెన్ ఎలా చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? గోంగూర చికెన్ రిసిపి కోసం క్రింద ఒక సాధారణ వంటకం ఉంది. చదివి రుచి చూసి మీ అభిప్రాయాన్ని మాతో పంచుకోండి. 2023లో గచ్చిబౌలి హైదరాబాద్ ఫ్లాట్ ధర పూర్తిగా ఆశ్చర్యకరంగా ఉండవచ్చు!3 ఈ వారాంతంలో వేరే చికెన్ రిసిపిని తయారు చేయాలని చూస్తున్నారా? అప్పుడు ఆంధ్రా స్టైల్ గోంగూర చికెన్‌ని తయారు చేసుకోండి. ఇది కొంచెం పుల్లపుల్లగా..కారంగా..రుచిగా వెరైటీ టేస్ట్ ను మీకు అందిస్తుంది. ఎప్పుడూ ఒకే స్టైల్ కూరలు కాకుండా ఇలా డిఫరెంట్ గా చేసుకోవడం వల్ల మరో రెండు ముద్దలు ఎక్కువ లాగించవచ్చు. గోంగూర చికెన్ చాలా రుచిగా ఉంటుంది. ఈ గోంగూర చికెన్‌ని అన్నం, చపాతీతో తింటే చాలా అద్భుతంగా ఉంటుంది. ఆంధ్రా స్టైల్ లో గోంగూర చికెన్ ఎలా చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? గోంగూర చికెన్ రిసిపి కోసం క్రింద ఒక సాధారణ వంటకం ఉంది. చదివి రుచి చూసి మీ అభిప్రాయాన్ని మాతో పంచుకోండి. కావాల్సినపదార్థాలు: × చికెన్ – 1/2 కిలోలు × ఉల్లిపాయలు – 2 (సన్నగా తరిగినవి) × టమోటో – 1 (సన్నగా తరిగినవి) × పచ్చిమిర్చి – 4 (తరిగినవి) × అల్లం – 1 అంగుళం (సన్నగా తరిగినది) × వెల్లుల్లి – 6 రెబ్బలు (సన్నగా తరిగినవి) × పసుపు పొడి – 1/2 బిబజూ × గరం మసాలా – 1 బిబజూ × నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు × ఉప్పు – రుచి ప్రకారం వేయించడానికి మరియు గ్రైండింగ్ కోసం... × మెంతులు – 1/4 బిబజూ × బెల్లం – 1 టేబుల్ స్పూన్ × కాలీఫ్లవర్ – 4 × సోంపు – 1 టేబుల్ స్పూన్ గోంగూర మసాలా కోసం... × నెయ్యి – 1 టేబుల్ స్పూన్ × వెల్లుల్లి – 4 రెబ్బలు × గోంగూర ఆకులు– 2 కప్పులు (తరిగినవి) × ఉప్పు – రుచికి సరిపడా రెసిపీ: × ముందుగా చికెన్‌ని బాగా కడగాలి. × తర్వాత ఓవెన్‌లో బాణలి పెట్టి, అందులో వేయించి నూరిన మెంతికూర, ఇంగువ, కొత్తిమీర, కారం వేసి మీడియం మంట మీద 3 నిమిషాలు వేయించి దించి చల్లార్చి మిక్సీ జార్‌లో వేసి దానిని పొడిగా రుబ్బుకోవాలి.

# ప్రెగ్నెంట్ అయిన పురుషుడు కడుపులో కవలలు గుర్తింపు!

వైద్య రంగంలో అప్పుడప్పుడు వింతలు చూస్తుంటాం. శిశువు నాలుగు చేతులతో, రెండుకు మించి కాళ్లతో, రెండు తలలతో, ఒకటే కన్నుతో ఇలా చాలా వింతలు చూసే ఉంటాం. అలాంటిదే మరో వింత జరిగింది. అది అలాంటిలాంటి వింత కాదు. మహారాష్ట్రకు చెందిన ఓ పురుషుడికి ప్రెగ్నెన్సీ వచ్చింది. అంతే కాదు అతడి పొట్టలో కవల పిల్లలు కూడా పెరుగుతున్నారు. 1999 నాటి ఈ సంఘటన ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ వార్త గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఈ వార్త చదివేయండి. 2023లో గచ్చిబౌలి హైదరాబాద్ ఫ్లాట్ ధర పూర్తిగా ఆశ్చర్యకరంగా ఉండవచ్చు! నగ్నంగా దుక్కిదున్నుతారు, అర్ధనగ్నంగా నేలపై పడుకుంటారు.. వర్షాలు కురవడానికి ఒక్కో చోట ఒక్కో ఆచారంనగ్నంగా దుక్కిదున్నుతారు, అర్ధనగ్నంగా నేలపై పడుకుంటారు.. వర్షాలు కురవడానికి ఒక్కో చోట ఒక్కో ఆచారం మహారాష్ట్రలో వెలుగు చూసిన వింత: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ విచిత్ర ఘటన 1999లో వెలుగులోకి వచ్చింది. నాగ్‌పూర్‌కు చెందిన సంజూ భగత్ వయస్సు 60 ఏళ్లు. అతడు ఓ అనారోగ్య సమస్యతో కొంత కాలంగా బాధపడుతున్నాడు. ఆ జబ్బు ఏమిటో వైద్యులు కూడా కనిపెట్టలేకపోయారు. సాధారణంగా పొట్ట అందరికీ పెరుగుతుంది. పొట్టతో పాటు ఇతర శరీర భాగాలు కూడా ఎంతో కొంత పెరుగుతూ వస్తుంటాయి. కొవ్వు పేరుకుపోయి సాధారణంగా ఇలా జరుగుతుంది. అయితే సంజూ భగత్ కు మాత్రం స్త్రీలు గర్భం ధరించినప్పుడు కేవలం పొట్ట మాత్రమే ఎలా పెరుగుతుందో అచ్చంగా అతడికి కూడా పొట్ట మాత్రమే పెరిగింది. 36 ఏళ్ల నుంచి సంజూ భగత్ పొట్ట కొద్ది కొద్దిగా పెరుగుతూ వస్తూనే ఉంది. ఇదేం రోగం అనుకున్న సంజూ భగత్.. చాలానే ఆస్పత్రులు తిరిగాడు. చాలా మంది స్పెషలిస్టులను కలిశాడు.: జెమిని, తుల మరియు కుంభరాశితో సహా ఈ నాలుగు రాశుల వ్యక్తులు శుభవార్త పొందవచ్చు 26 ఏబీనివ 2023: జెమిని, తుల మరియు కుంభరాశితో సహా ఈ నాలుగు రాశుల వ్యక్తులు శుభవార్త పొందవచ్చు అలా చివరికి అతడికి సోకిన వ్యాధి పేరు ఫీటస్ ఇన్ ఫీటూ అనే అత్యంత అరుదైన వ్యాధిగా తేలింది. ఈ వ్యాధిని వానిషింగ్ ట్విన్ సింద్రోమ్ అని కూడా పిలుస్తారు. భారీగా పెరిగిన పొట్టతో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడ్డాడు భగత్. సంజూ భగత్ కు తన పొట్టతో తీవ్రంగా అవస్థ కావడంతో మరోసారి వైద్యుల వద్దకు వెళ్లాడు. పరీక్షించిన వైద్యులు సంజూ భగత్ గర్భం దాల్చినట్లు తేల్చి చెప్పారు. మొదట ట్యూమర్ అనుకున్నారు కానీ..: సంజూ భగత్ కు చికిత్స చేసిన డాక్టర్ అజయ్ మెహతా ముందుగా అతనిని చూసి ట్యూమర్ తో బాధపడుతున్నాడని అనుకున్నారు. ఇక శస్త్ర చికిత్స మొదలు పెట్టిన తర్వాత వైద్యులు ఆశ్చర్యపోయారు. ట్యూమర్ కాకుండా సంజూ భగత్ పొట్టలో జననాంగం, వెంట్రుకలు, కొన్ని అవయవాలు, దవడ ఉన్నాయని గుర్తించారు. సంజూ భగత్ ఒక్కడే కాదు..: 2020 లో బంగ్లాదేశ్ కు చెందిన ఓ తొమ్మిదేళ్ల బాలిక కూడా ఈ అరుదైన వ్యాధితో బాధపడినట్లు సైన్స్ డైరెక్ట్ మ్యాగజైన్ లోని ఓ నివేదిక పేర్కొంది. తీవ్రమైన కడుపు నొప్పితో ఆస్పత్రికి వచ్చిన బాలికన పరీక్షించిన వైద్యులు, ఆమె పొట్టలో శిశువు లాంటిది ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి కలలు వస్తున్నాయా? పెళ్లి ఘడియలు దగ్గర పడుతున్నట్లే!ఇలాంటి కలలు వస్తున్నాయా? పెళ్లి ఘడియలు దగ్గర పడుతున్నట్లే! 2021 లో ఉత్తర ఆఫ్రికాలో ఇలాంటివి రెండు సంఘటనలు వెలుగు చూశాయి. 10 ఏళ్ల బాలిక పొట్టలో శిశువు లాంటిది కనుగొన్నారుడు వైద్యులు. మరో 4 నెలల బాలుడికి అల్ట్రాసౌండ్ చేయగా.. అతనిలో కూడా అవయవాలు కలిగిన పిండం లాంటిదాన్ని గుర్తించారు.



# గ్యాస్ తెగ ఇబ్బంది పెట్టేస్తోందా..వెంటనే మీ కిచెన్ లో ఉండే వీటిని వాడండి, గ్యాస్ నుండి తక్షణ ఉపశమనం పొందండి..!

ఏదైనా విషయం లేదా నింద ఏదైనా, మేము దానిని అవతలి వ్యక్తి ముందు అంగీకరిస్తాము. కానీ ఒక్క విషయం మాత్రం మేం ఎప్పటికీ అంగీకరించము. ఇది అపాన వాయువును విడుదల చేయడం. పది మంది ఉన్నప్పుడు, బిగ్గరగా లేదా రహస్యంగా ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఇతర వ్యక్తులు మన గురించి ఏమనుకుంటున్నారో మీరు ఆశ్చర్యపోతారు. మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల ముందు బహిర్గతం చేయడం వలన మీరు అవమానంగా మరియు ఆందోళన చెందుతారు. మీరు ఎప్పుడైనా అసౌకర్యంగా మరియు ఉబ్బినట్లు అనిపించవచ్చు. దీనికి సమయం లేదు రాష్ట్రవ్యాప్తంగా దంచి కొడుతున్న వానలు.. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించండిరాష్ట్రవ్యాప్తంగా దంచి కొడుతున్న వానలు.. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించండి ఉదాహరణకు, పెద్ద భోజనం తర్వాత, మీరు కడుపు నొప్పిని అనుభవించవచ్చు లేదా ఉబ్బినట్లు అనిపించవచ్చు. ఆ తరువాత, మీరు వాయువును విడుదల చేయవచ్చు. కొన్ని ఆహారాలు మీకు గ్యాస్‌ను పంపేలా చేస్తాయి. ముందుగా ఆ ఆహారాలకు దూరంగా ఉండండి. జీర్ణవ్యవస్థలో గ్యాస్‌ను ప్రవహించడం ఒక సాధారణ ప్రక్రియ. ఇందులో సిగ్గు పడాల్సిన పనిలేదు. దాదాపు ప్రతి ఒక్కరూ వాయువును విడుదల చేస్తారు. నిజానికి, ఇది మీ శరీరం సరిగ్గా పని చేస్తుందనడానికి సంకేతం. కానీ గ్యాస్ ఎక్కువగా విడుదలైనప్పుడు, ఇక్కడ సమస్య తలెత్తుతుంది. అదృష్టవశాత్తూ, మీ గ్యాస్ మరియు ఉబ్బరం లక్షణాలను తగ్గించడంలో సహాయపడే అనేక ఇంటి నివారణలు ఉన్నాయి. అవి ఏమిటో ఈ కథనంలో తెలుసుకోండి. మీ వంటగదిలోని కొన్ని వస్తువులతో గ్యాస్‌ను నియంత్రించండి. ఓఎబిష్ట్రబ ఒనిట ఈజీఃబిబ: బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే!ఓఎబిష్ట్రబ ఒనిట ఈజీఃబిబ: బరువు తగ్గాలనుకుంటున్నారా? వీటి గురించి ఎవరు చెప్పినా నమ్మొద్దు, అవన్నీ అపోహలే! 5 ఃవబబి ఔజీబిబీతీజీశ్రీ ఆతీతినినిబ ఎనీ ఖీవశ్రీతివలవ ఉజీబ తిఎవటతిజీబివశ్రీఎ తిని ఎవశ్రీబీణబీ అల్లం అల్లం సహజసిద్ధమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా చాలా వరకు ఇంటి నివారణలలో ఉపయోగించబడుతుంది. అల్లం జీర్ణాశయంలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది, ఇది గ్యాస్‌ను పంపేలా చేస్తుంది. అలాగే, ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒక కప్పు అల్లం టీ తాగడం లేదా ఒక టీస్పూన్ అల్లం మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు ఉబ్బరం మరియు గ్యాస్ తగ్గుతాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. టాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చుటాయిలెట్‌లో 10 నిమిషాల కంటే ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త! మీరు ఒక భయంకరమైన వ్యాధి బారిన పడవచ్చు ఫెన్నెల్ విత్తనాలు ఫెన్నెల్ గింజలు సహజ యాంటిస్పాస్మోడిక్. అంటే అవి జీర్ణాశయంలోని కండరాలను సడలించడంలో సహాయపడతాయి. ఇది గ్యాస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు వెచ్చని ఫెన్నెల్ టీ తాగడం వల్ల గ్యాస్ మరియు ఉబ్బరానికి సంబంధించిన నొప్పి మరియు అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ సైడర్ వెనిగర్ దాని జీర్ణ ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్ జీర్ణవ్యవస్థలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ మొత్తాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనానికి ముందు ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో వేసి బాగా మిక్స్ చేసి త్రాగాలి. దీన్ని తాగడం వల్ల వాపు మరియు అసౌకర్యం తగ్గుతాయి. ఔట్‌గ్యాసింగ్ కూడా నియంత్రించబడుతుంది. పుదీనా టీ గ్యాస్ మరియు కడుపు ఆమ్లం కోసం చాలా పాత నివారణ పిప్పరమెంటు టీ. ఇందులో మెంథాల్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది మరియు గ్యాస్‌ను ప్రవహిస్తుంది. భోజనం చేసిన తర్వాత ఒక కప్పు పిప్పరమెంటు టీ తాగడం వల్ల గ్యాస్ వల్ల వచ్చే ఉబ్బరం మరియు అసౌకర్యం తగ్గుతాయి. చమోమిలే టీ చమోమిలే టీ దాని ప్రశాంతత మరియు ఓదార్పు ప్రభావాలకు ప్రసిద్ధి చెందింది. ఇది జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది మరియు గ్యాస్‌ను ప్రవహిస్తుంది. గ్యాస్ ఏర్పడకుండా ఉండటానికి మీ భోజనానికి ముందు లేదా తర్వాత ఒక కప్పు చమోమిలే టీని త్రాగండి. చివరి గమనిక పైన పేర్కొన్న ఈ నేచురల్ హోం రెమెడీస్ గ్యాస్ మరియు ఉబ్బరం యొక్క లక్షణాలను తగ్గించడానికి సమర్థవంతమైన మార్గం. అయితే, ఈ సహజ పదార్థాలు మీకు అలర్జీని కలిగిస్తాయో లేదో తెలుసుకోండి. అలాగే, ఏదైనా కొత్త హోం రెమెడీలను ప్రయత్నించే ముందు మీ వైద్యుడిని తప్పకుండా సంప్రదించండి.





# టీమ్‌మేట్స్‌ను కలిసిన పంత్.. చాలా సంతోషంగా ఉందంటూ!



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీమిండియా వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడు. పంత్ ప్రస్తుతం బెంగళూరులోని నెషనల్ క్రికెట్ అకాడమిలో పునరావసం పొందుతున్నాడు. భారత్ వేదికగా జరగనున్న వరల్డ్‌కప్ సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించే దిశగా పంత్ శ్రమిస్తున్నాడు. ఈ క్రమంలో ఏన్సీఏలో శిక్షణ పొందుతున్న తన సహచర ఆటగాళ్లు కేఎల్ రాహుల్, శార్దూల్ ఠాకూర్, యజువేంద్ర చాహల్, మహ్మద్ సిరాజ్‌ను పంత్ కలుసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటోను పంత్ సోషల్ మీడియాలో షేర్‌చేశాడు. మా గ్యాంగ్‌తో రీయూనియన్ కావడం చాలా సంతోషంగా ఉంది అంటూ పంత్ ఈ పోస్ట్‌కు క్యాప్షన్‌గా జోడించాడు. ఇందుకు సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక భారత స్టార్ ఆటగాడు కెఎల్ రాహుల్ కూడా గత కొన్ని రోజుల నుంచి ఏన్సీఏలోనే ఉన్నాడు. తన మోకాలి సర్జరీ తర్వాత రాహుల్ ఏన్సీఏలో చేరాడు. ఆసియాకప్‌కు తిరిగి జట్టులో చేరేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నాడు. మరోవైపు వెస్టిండీస్ టూర్‌కు ఎంపికైన కొంత మంది టీమిండియా సభ్యులు ఏన్సీఏలో డెడికేటెడ్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటున్నారు. అందులో కిషన్, శార్దూల్ ఠాకూర్, యజువేంద్ర చాహల్, మహ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.

# పుండు మీద కారం చల్లేలా.. పీసీబీకి హైకోర్టు షాక్




ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల కావడంతో క్రికెట్ అభిమానులు సంతోషంలో మునిగి తేలుతుంటే పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు మాత్రం ఊహించని షాక్ తగిలింది. త్వరలో పీసీబీకి చైర్మన్‌కు సంబంధించి జరగనున్న ఎన్నికపై బలూచిస్తాన్ హైకోర్టు స్టే విధించింది. జూలై 17 వరకు ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని కోర్టు ఆదేశించింది. ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో రిపోర్టు ప్రకారం.. 2014 రాజ్యాంగ చట్టాన్ని పీసీబీ గవర్నింగ్ బాడీ ఉల్లఘించినట్లు ఆరోపణలు రావడంతో ఎన్నికలు నిలిపివేయాలని కోర్టు తెలిపింది. అయితే పీసీబీ వాదనను వినడానికి కూడా ఇష్టపడని హైకోర్టు గవర్నింగ్ బాడీలో ఉన్న ప్రతినిధులందరికి నోటీసులు జారీ చేసింది. కోర్టు నిర్వహించే తదుపరి సెషన్‌కు హాజరవ్వాలని కోరింది. అయితే పీసీబీ చైర్మన్‌గా జకా అష్రఫ్ పేరు ఖరారు అయినప్పటికి కోర్టు నుంచి క్లియరెన్స్ వస్తేనే పీసీబీ చైర్మన్‌కు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోపణలు నిజమని తేలితే మాత్రం పీసీబీ గవర్నింగ్ బాడీ ప్రాసెస్‌ను మొత్తం రద్దు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి వస్తోంది. వాస్తవానికి పీసీబీ గవర్నింగ్ బాడీ పది మంది పాలకవర్గంతో ఉంటుంది. ఇందులో ఇద్దరు ప్రధాని సిఫార్సు చేసిన వ్యక్తులు ఉంటే.. మిగతావారిలో నలుగురు ప్రాంతీయ ప్రతినిధులు, మరో నలుగురు సేవా ప్రతినిధులు ఉంటారు. వీరందరు కలిసి నూతన చైర్మన్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే పీసీబీ చైర్మన్ ఎవరనేది మాత్రం ప్రధానమంత్రి చేతుల్లో? ఉంటుంది. ఎన్నికైన నూతన పీసీబీ చైర్మన్ మూడేళ్లపాటు ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. ఇక ఇవాళ విడుదలైన వన్డే ప్రపంచకప్ షెడ్యూల్‌కు సంబంధించి పాకిస్తాన్ తన మ్యాచ్‌లన్నీ దక్షిణాది నగరాల్లో ఆడనుండగా.. భారత్‌తో మ్యాచను మాత్రం అహ్మదాబాద్‌లో ఆడనుంది. అక్టోబర్ 15న జరగనున్న మ్యాచ్‌కు సంబంధించి పాకిస్తాన్ భారత్‌తో మ్యాచ్‌ను కూడా దక్షిణాది నగరాల్లో లేదా కోల్‌కతా, ముంబైలో నిర్వహించాలని కోరింది. కానీ అందుకు ఒప్పుకొని బీసీసీఐ అహ్మదాబాద్‌లోనే ఆడాలంటూ తమ నిర్ణయాన్ని వెల్లడించింది. బీసీసీఐ తీసుకున్న నిర్ణయానికి ఓటు వేసిన ఐసీసీ భారత్-పాక్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేసింది. అంతేగాక దక్షిణాదిన పాకిస్థాన్ రెండు వేదికలు (చెన్నై, బెంగళూరు) తమకు అనుకూలంగా లేవంటూ అభ్యంతరం వ్యక్తం చేయగా.. ఐసీసీ దానిని పట్టించుకున్న పాపాన పోలేదు.

# హనుమ విహారి కీలక నిర్ణయం.. ఆంధ్ర జట్టుకు గుడ్‌బై!



టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, ఆంధ్రా ఆటగాడు హనుమ విహారి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే దేశవాళీ సీజన్‌లో ఆంధ్రకు కాకుండా మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాలని హనుమ విహారి నిర్ణయించకున్నట్లు తెలుస్తోంది. విహారితో పాటు ఢిల్లీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్ కుల్వంత్ ఖేజ్రోలియా కూడా వచ్చే డోమాస్టిక్ సీజన్‌లో మధ్యప్రదేశ్ తరపున ఆడనున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇప్పటికే వీరిద్దరూ మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌తో వీరు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అదే విధంగా సోమవారం (జూన్ 26) జరిగిన సమావేశంలో మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ కూడా ఈ ఒప్పందాన్ని అంగీకరించనట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ రిపోర్ట్‌లో పేర్కొంది. కాగా హెడ్‌కోచ్ చంద్రకాంత్ పండిట్ నేతృత్వంలోని మధ్యప్రదేశ్ 2022 రంజీ ట్రోఫీ టైటిల్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌కు ఇదే తొలి రంజీ ట్రోఫీ టైటిల్. ఇక 29 ఏళ్ల విహారి జూన్ 28న ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీలో సౌత్ జోన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. విహారి చివరగా టీమిండియా తరపున గతేడాది జూలైలో ఇంగ్లండ్‌పై ఆడాడు. ఇప్పటివరకు 16 టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన విహారి 839 పరుగులు సాధించాడు.

# పృథ్వీ షాపై సప్నా గిల్ ఆరోపణలు నిరాధారమైనవి.. మేజిస్ట్రేట్‌కు నివేదిక సమర్పించిన పోలీసులు




ఇంటర్నెట్ డెస్క్: యూట్యూబర్ సప్నాగిల్‌తో వివాదం కేసులో టీమ్ఇండియా క్రికెటర్ పృథ్వీ షా కు కాస్త ఊరట దక్కింది. పృథ్వీ షాపై సప్నా గిల్ తప్పుడు ఆరోపణలు చేశారని, అవి నిరాధారమైనవని అంధేరీ మేజిస్ట్రేట్ ముందు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15న ముంబయిలోని ఓ ప్రముఖ హోటల్ వద్ద పృథ్వీ షా, అతడి స్నేహితులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పృథ్వీ షా సెల్ఫీ నిరాకరించడంతో అతడితో దురుసుగా ప్రవర్తించడమే కాక, స్నేహితుడి కారును ధ్వంసం చేశారు. అంతేగాక, తప్పుడు కేసు పెడతామంటూ నిందితులు డబ్బులు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి సప్నా గిల్ సహా 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సప్నా గిల్‌ను కోర్టులో హాజరుపర్చగా.. ఆమెకు మూడు రోజుల కస్టడీ విధించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన సప్నా.. అంధేరీ పోలీసు స్టేషన్‌లో పృథ్వీ షా అతడి స్నేహితులపై ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో ఆమె అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదును స్వీకరించిన మేజిస్ట్రేట్ ఈ అంశంపై నివేదిక సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. తాజాగా పోలీసులు నివేదికను సమర్పించారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోను మేజిస్ట్రేట్‌కు సమర్పించడానికి కాస్త సమయం కావాలని సప్నా గిల్ తరఫు న్యాయవాది కోరారు. దీంతో విచారణను కోర్టు జూన్ 28కి వాయిదా వేసింది.

# వినూత్నంగా అంతరిక్షంలో ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ



ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీని వినూత్న రీతిలో ఆవిష్కరించింది. ప్రత్యేక బెలూన్‌కు కట్టి భూమికి 1.20 లక్షల అడుగుల ఎత్తులో.. ట్రోఫీని లాంచ్ చేశారు. అనంతరం ట్రోఫీని ఫైనల్ మ్యాచ్‌కు వేదికైన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ల్యాండ్ చేశారు. ఈ ఏడాది అక్టోబరు 5 నుంచి నవంబరు 19 వరకు భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ జరగనుంది. వరల్డ్‌కప్ ట్రోఫీ యాత్ర నేటి నుంచి కువైట్, బహ్రెయిన్, మలేసియా, అమెరికా, నైజీరియా, ఉగాండ, ఇటలీ, ఆతిథ్య భారత్ సహా 18 దేశాల్లో సాగుతుంది. సెప్టెంబరు 4న మళ్లీ భారత్‌కు చేరుకుంటుంది. క్రికెట్ అభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వన్డే వరల్డ్‌కప్-2023 షెడ్యూల్‌ను ఐసీసీ రిలీజ్ చేసింది. ముంబైలో ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఐసీసీ కార్యవర్గ సభ్యులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇక వరల్డ్‌కప్ షెడ్యూల్‌పై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య వాగ్వాదం ముగిసింది. భారత్‌లో ప్రపంచకప్ ఆడేందుకు పాకిస్థాన్ అంగీకరించింది. 'ఐసీసీ ప్రపంచ కప్ షెడ్యూల్ మంగళవారం ముగియనుంది. ముంబైలో ఐసీసీ మీటింగ్ ఉంది. పాకిస్తాన్ అనుకున్న షెడ్యూల్‌కు అంగీకరించింది. ఇక ఎటువంటి మార్పులు ఉండవు' అని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే డ్రాఫ్ట్ షెడ్యూల్ లో ఉన్నట్లు గానే పాకిస్తాన్ మ్యాచ్ లు షెడ్యూల్ అయ్యాయి.

# అక్టోబర్ 15న ఇండియా వర్సెస్ పాక్ మ్యాచ్.. వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ రిలీజ్




ముంబై: వన్డే వరల్డ్‌కప్‌కు చెందిన షెడ్యూల్‌ను ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి రిలీజ్ చేసింది. ముంబైలో ఇవాళ జరిగిన కార్యక్రమంలో మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించారు. అక్టోబర్ 5వ తేదీన టోర్నీ ప్రారంభంకానున్నది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తొలి మ్యాచ్ నిర్వహిచనున్నారు. ఫైనల్ మ్యాచ్‌ను కూడా అదే స్టేడియంలో నిర్వహించనున్నారు. అక్టోబర్ 15వ తేదీన హై వోల్టేజ్ ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనున్నది. ఈ మ్యాచ్‌కు అహ్మదాబాద్ వేదికగా నిలువనున్నది. 10 వేదికల్లో 46 రోజుల పాటో మెగా టోర్నీ జరగనున్నది. ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ జరుగుతుంది. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న ఇండియా తన తొలి మ్యాచ్‌ను అక్టోబర్ 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో ఆడనున్నది. టోర్నీలో మొత్తం 10 జట్లు ఉంటాయి. జింబాబ్వేలో జరుగుతున్న క్వాలిఫయిర్ టోర్నీ నుంచి రెండు జట్లు వరల్డ్‌కప్‌కు అర్హత సాధించనున్నాయి. ప్రతి జట్టు తొమ్మిదిసార్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచ్‌లు ఆడుతాయి. టాప్ నాలుగు జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. హైదరాబాద్ వేదికగా మూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. రెండు పాకిస్థాన్, ఒకటి న్యూజిలాండ్ జట్టు .. హైదరాబాద్ వేదికగా ఆడనున్నాయి. తొలి సెమీస్ నవంబర్ 15న ముంబైలో, రెండో సెమీస్ 16న కోల్‌కతాలో జరగనున్నాయి. నవంబర్ 19వ తేదీన ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. అక్టోబర్ 13వ తేదీన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య కీలక మ్యాచ్ లక్నోలో జరగనున్నది. అక్టోబర్ 20వ తేదీన బెంగుళూరులో పాకిస్థాన్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఉంటుంది. ఇక ఆ తర్వాత రోజు ముంబైలో ఇంగ్లండ్ వర్సెస్ సౌతాఫ్రికా మ్యాచ్ ఉండనున్నది. అక్టోబర్ 22వ తేదీన ధర్మశాలలో ఇండియా, కివీస్ మధ్య మ్యాచ్ ఉంటుంది. నవంబర్ 4వ తేదీన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య మ్యాచ్ ఉండనున్నది. మొత్తం 10 వేదికల్లో మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. హైదరాబాద్, అహ్మదాబాద్, ధర్మశాల, ఢిల్లీ, చెన్నై, లక్నో, పుణె, బెంగుళూరు, ముంబై, కోల్‌కతా వేదికల్లో వన్డే మ్యాచ్‌లు ఉంటాయి. హైదరాబాద్‌తో పాటు గౌహతి, తిరువనంతపురం వేదికల్లో వార్మప్ మ్యాచ్‌లను సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహించనున్నారు. నాకౌట్ స్టేజ్‌లో రెండు సెమీస్‌లు ఉంటాయి. ఆ రెండు సెమీస్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉంచారు. నవంబర్ 19న జరిగే ఫైనల్‌కు కూడా రిజర్వ్ డే ఇచ్చారు. నాకౌట్ దశలో జరిగే మూడు మ్యాచ్‌లను డే అండ్ నైట్ మ్యాచ్‌లుగా నిర్వహించనున్నారు. ఆ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతాయి.


# ప్రపంచకప్‌లో దాయాదుల సమరం.. ఎప్పుడంటే? లక్ష మంది పైగా

క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న వన్డే వరల్డ్‌కప్-2023 షెడ్యూల్ వచ్చేసింది. ఈ మెగా ఈవెంట్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) మంగళవారం ప్రకటించింది. ఆక్టోబర్ 5న అహ్మదాబాద్ వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఆక్టోబర్ 8న చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ టోర్నీలో మొత్తం 48 మ్యాచ్‌లు పది వేదికల్లో జరగనున్నాయి. ఇక వన్డే ప్రపంచకప్ 2023లో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ప్రతి జట్టు మిగిలిన తొమ్మిది జట్లతో లీగ్ మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్ 4 జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకుంటాయి. ఆపై రెండు జట్ల మధ్య ప్రపంచకప్ ఫైనల్ నవంబర్ 19న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఇక ఈ మెగా టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు భారత్-పాకిస్తాన్ జట్లు ఆక్టోబర్ 15న అహ్మదాబాద్ వేదికగా తాడోపేడో తెల్చుకోనున్నాయి. ఆ రోజు పాకిస్తాన్ సారథి బాబర్ ఆజం జన్మదినం కావడం విశేషం. దాయాదుల పోరు ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుండడంతో దాదాపు లక్ష మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉంది. నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం కెపాసిటీ 1 లక్షా 32 వేలుగా ఉంది. అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తోంది కాబట్టి పరుగులు వరద పారడం ఖాయం. ఇక ఇది ఇలా ఉండగా.. ఐసీసీ వరల్డ్ కప్‌లలో టీమిండియాకి పాకిస్తాన్‌పై ఘనమైన రికార్డు ఉంది. అయితే 2021 టీ20 వరల్డ్ కప్‌లో మొదటిసారి భారత్‌పై పాకిస్తాన్ వరల్డ్ కప్ విజయాన్ని అందుకుంది. అనంతరం టీ20 వరల్డ్ కప్-2022 లో విరాట్ కోహ్లీ వీరోచిత ఇన్నింగ్స్‌తో టీమిండియా పాక్‌పై సంచలన విజయం సాధించింది. ఇక ఈ వరల్డ్‌కప్‌కు ముందు మరోసారి పాకిస్తాన్‌తో టీమిండియా తలపడనుంది. ఆసియాకప్-2023లో పాకిస్తాన్-భారత్ జట్లు తలపడనున్నాయి. కాబట్టి ఇరు దేశాల అభిమానులకు పండగే అని చెప్పుకోవాలి.

వరల్డ్‌కప్‌లో భారత్ ఆడబోయే మ్యాచ్‌ల వివరాలు..

అక్టోబర్ 8: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా (చెన్నై)
అక్టోబర్ 11: ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ (ఢిల్లీ)
అక్టోబర్ 15: ఇండియా వర్సెస్ పాకిస్తాన్ (అహ్మదాబాద్)
అక్టోబర్ 19: ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ (పూణే)
అక్టోబర్ 22: ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ (ధర్మశాల)
అక్టోబర్ 29: ఇండియా వర్సెస్ ఇంగ్లండ్ (లక్నో)
నవంబర్ 2: ఇండియా వర్సెస్ క్వాలిఫయర్-2 (ముంబై)
నవంబర్ 5: ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా (కోల్‌కతా)
నవంబర్ 11: ఇండియా వర్సెస్ క్వాలిఫయర్-1 (బెంగళూరు)






# కియారాని ఇలా చేస్తుంటే.. అది నిజం కాదనిపిస్తోంది..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో కియారా అద్వాణి ఒకరు. ఆమె పేరుకు బాలీవుడ్ హీరోయిన్ అయినా టాలీవుడ్ లోనూ ఆమెకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. మహేష్ భరత్ అనే నేను మూవీతో తొలిసారి ఆమె తెలుగులో మెరిసింది. మొదటి మూవీతోనే అందరినీ ఆకర్షించేసింది.అయితే తర్వాత




రామ్ చరణ్ తో వినయ విధయ రామా చేసింది కానీ ఆ మూవీ ఆకట్టుకోలేకపోయింది.ప్రస్తుతం రామ్ చరణ్ తో మరోసారి గేమ్ చేంజర్ కోసం జత కడుతోంది. ఇటు టాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే అటు బాలీవుడ్ లోనూ అదరగొడుతోంది. ప్రస్తుతం ఆమె కార్తీక్ ఆర్యన్ తో కలిసి నటించిన సత్య ప్రేమ్ కి కథ మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యింది. ఈ లవ్ స్టోరీ జూన్ 29న విడుదల కానుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో కియారా చాలా బిజీగా ఉంది.అయితే తాను షూటింగ్స్ లో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలోనూ అంతే చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా టైట్ ఫిట్ గ్రీన్ కలర్ డ్రెస్ లో కియారా చాలా అందంగా కనపడింది.లవ్ ఈజ్ ఎవరగ్రీన్ అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. హెయిర్ ని లూస్ గా వదిలేసి సింపుల్ మేకప్ తో మెరిసింది. అయితే తన నడుము అందాలతో పాటు క్లీవేష్ చేస్తూ ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలు ప్రస్తుతం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.అయితే కియారా తల్లికాబోతోంది అంటూ ఈ మధ్య ప్రచారం జరుగుతోంది. ఏదో ఫోటోలో ఆమె బెల్లీ కనపడిందని అందుకే ఆమె త్వరలోనే తల్లికాబోతోందని వార్తలు వచ్చాయి. కాగా ప్రస్తుం షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే అది నిజం కాదు అని స్పష్టంగా అర్థమౌతోంది. ఈ ఫోటోల్లో ఆమెకు ఎలాంటి బెల్లీ కనిపించకపోవడం గమనార్హం.తనపై వస్తున్న ప్రెగ్నెన్సీ రూమర్స్ కి చెక్ పెట్టేందుకే ఆమె ఈ తాజా ఫోటోలు షేర్ చేసిందా అని కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఫోటోలు మాత్రం ఫ్యాన్స్ ని బాగా ఆకట్టుకుంటున్నాయి.

# సర్కిల్ ట్రైలర్.. కొత్తగా ఉందే..!




దాదాపు అందరి చూపు పెద్ద సినిమాల పైనే ఉంటాయి. కానీ పెద్దహీరోలు సంవత్సరానికి ఒక్క సినిమానే చేస్తారు. ఆ గ్యాప్ లో మనల్ని ఎక్కువగా అలరించేది చిన్న సినిమాలే. పెద్ద అంచనాలు లేకుండా వచ్చి హిట్ కొట్టేసిన చిన్న సినిమాలు చాలానే ఉన్నాయి. అయితే ఈ సర్కిల్ మాత్రం అంచనాలు పెంచుతూ హిట్ కొట్టడానికి రెడీ అవుతోంది.

ప్రేక్షకుడి ఊహ కు అందని విధంగా డిఫరెంట్ జోనర్ సినిమాలు చేయడం లో డైరెక్టర్ నీలకంఠ ఒకరు. గతం లో షో అనే సినిమా తో ఆయన మన ముందుకు వచ్చారు. ఆ సినిమాకి రెడు జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. అలాంటి డైరెక్టర్ నుంచి వస్తున్న తాజా చిత్రం సర్కిల్. "ఎవరు ఎప్పుడు ఎందుకు శతృవులవుతారో" అనే ఆసక్తికరమైన ట్యాగ్ లైన్ కూడా బాగా ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్ విడుదల చేశారు.ట్రైలర్ కూడా ఎవరు ఎప్పుడు ఎందుకు శత్రువులు అవుతారో ఎవరికీ తెలీదు డైలాగ్ తోనే మొదలైంది. హీరో జీవితం లో కొందరు అమ్మాయిలు పరిచయం అవ్వడంవారి తో సరదాగా గడుపుతూ ఉంటారు. అలాంటి జీవితం లోకి విలన్ ప్రవేశించాడు. ఆ తర్వాత అతని జీవితం ఎలా మారింది అనేది కథ. కాగా. సినిమా లోని కథల చుట్టూ కథ సర్కిల్ రూపం లో తిరుగుతూ ఉంటుంది. మూవీ లోని రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. విలన్ గా బాబా మాస్టర్ డిఫరెంట్ గా కనిపించారు.బాబా మాస్టర్ చెప్పిన డైలాగులు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి.జాతీయ అవార్డు గ్రహీత నీలకంఠ ఈ మూవీకి దర్శకత్వం వహించడంతో సినిమా పై ఆసక్తి పెరిగింది. తన జీవితం లో జరిగిన కొన్ని సంఘటనల కారణంగా హీరో పాత్ర ఒక సర్కిల్లోకి లాగబడతాడు. ఎవరు శత్రువు ఎవరు మిత్రుడు అని తెలుసుకోలేని సందిగ్ధంలో పడతాడు. ఈ ప్రాబ్లమ్స్ ని దాటుకుని తను బయట కు రాగలిగాడా లేదా అనే విషయం ఆధారంగా సినిమా తెరకెక్కించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. శరత్ చంద్ర సుమలత అన్నీత్ రెడ్డి వేణు బాబు ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 7వ తేదీన ప్రేక్షఖుల ముందుకు రానుంది



# జగపతి 'రుద్రంగి'.. ట్రైలర్ లో హై డోస్ కంటెంట్..

డీజే టిల్లు సినిమాతో టాలీవుడ్ లో తెలంగాణ స్లాంగ్ కు క్రేజ్ పెరిగిపోయింది. అంతకు ముందు ఫిదా సినిమాలో హీరోయిన్ సాయిపల్లివి తెలంగాణ స్లాంగ్ తో అదరగొట్టింది. ఈ మధ్యకాలంలో వస్తున్న సినిమాలన్నీ.. తెలంగాణ డ్రాప్ తెలంగాణ స్లాంగ్ తో వస్తున్నవే. నాని దసరా బలగం దసరా మేం ఫేమస్ వంటి సినిమాలు తెలంగాణ నేపథ్యంలో వచ్చి.. హిట్ కొట్టాయి.

ప్రస్తుతం రాబోతున్న భగవంత్ కేసరి భోళా శంకర్ సినిమాల్లో తెలంగాణ యాసని అనుకరిస్తూ ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ఇప్పుడు అదే తెలంగాణ నేపథ్యంలో మరో సినిమా రాబోతుంది. తెలంగాణ గడీల నేపథ్యంలో 1950 బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన చిత్రం రుద్రంగి. ఈ చిత్రానికి అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహించాడు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయి ఆకట్టుకుంటోంది. ఒక అప్పటి హీరోయిన్ మమతా మోహన్ దాస్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విలన్ గా జగపతిబాబు నటిస్తున్నాడు.ఈ సినిమా తెలంగాణ ప్రాంతంలో దొరల ఆకృత్యాలను పరాజయాల కష్టాలను తెలుపుతూ సినిమా రూపొందించారు. రుద్రంగిలో భీంరావ్ దొర గా జగపతి బాబు విలన్ గా నటించాడు.ఈ సినిమాలో మమతా మోహన్ దాస్.. జ్వాలా బాయి దేశముఖ్ గా కనిపించింది.ఇక ఈ సినిమాలో ఆశిష్ గాంధీ హీరోగా నటించగా విమలా రామన్ కాలకేయ ప్రభాకర్ గణవి లక్ష్మణ్ తదితరులు నటించారు.ట్రైలర్ చూస్తుంటే తెలంగాణ 1950 ల కాలానికి సంబంధించిన సినిమాగా తెలుస్తోంది. కానీ ట్రైలర్ కట్ లో ఇతర పాత్రల కంటే జగపతి బాబు పాత్ర పైనే ఎక్కువ ఫోకస్ చేశారు. ఓవరాల్ గా సినిమాలో యాక్షన్ సన్నివేశాలే ఎక్కువ ఉన్నట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ఇక ఈ సినిమాను రసమయి ఫిల్మ్స్ బ్యానర్ లో తెలంగాణ ప్రముఖ గేయ రచయిత రసమయి బాలకిషన్ నిర్మించాడు.ఇక రుద్రంగి సినిమాను అజయ్ సామ్రాట్ డైరెక్ట్ చేయగా నౌఫాల్ రాజా మ్యూజిక్ అందించాడు. రుద్రంగి సినిమాను జులై 7వ తేదీన విడుదల కానుంది. తెలంగాణ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో లేదో తెలియాలంటే.. జులై 7 వరకు ఆగాల్సిందే.




# ఈషా ట్రీట్ అ.. అ.. అదుర్స్..!



తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ అంతకుముందు ఆ తర్వాత సినిమాతో వెండితెర తెరంగేట్రం చేసింది. ఆ సినిమా నుంచి అమ్మడు వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ రేంజ్ తెచ్చుకోవడంలో విఫలమైంది కానీ యువ దర్శకులతో సినిమాలు చేస్తూ వస్తుంది. నటిగా తనని తాను ఎంత మెరుగు పరుచుకుంటున్నా అందుకు తగిన అవకాశాలను అందుకోవడంలో విఫలమైంది ఈషా రెబ్బ. అడపాదడపా ఛాన్స్ లు ఆమె కెరీర్ కు ఏమాత్రం హెల్ప్ చేయలేకపోయాయి.హీరోయిన్ గా వస్తేనే చేస్తా అన్నట్టు కాకుండా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలను సైతం చేస్తూ వచ్చింది ఈషా రెబ్బ. ముఖ్యంగా ఎన్.టి.ఆర్ తో అరవింద సమేత సినిమాలో హీరోయిన్ చెల్లి పాత్రలో నటించింది ఈషా. రెండేళ్ల క్రితం వచ్చిన అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాలో కూడా ఈషా చిన్న పాత్రలో కనిపించి అలరించింది. తెలుగుతో పాటుగా తమిళంలో సినిమాలు చేస్తున్న ఈషా రెబ్బ అక్కడ కాస్తో కూస్తో క్రేజ్ తెచ్చుకుంటుంది.సినిమాల లెక్క ఎలా ఉన్నా ఈషా రెబ్బ తన క్రేజీ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది. ఈషా సినిమాల కన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో ఎక్కువ క్రేజ్ తెచ్చుకుందని చెప్పొచ్చు. ఇదిలా ఉంటే లేటెస్ట్ గా అమ్మడు ఫోటో షూట్ గ్లామర్ డోస్ పెంచినట్టు అనిపిస్తుంది. యెల్లో టీ షర్ట్ డెనిం షార్ట్ తో ఈషా పరువాల వల వేస్తుంది.ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నటిగా తనకు ఇచ్చిన పాత్రకు న్యాయం చేస్తూ వస్తున్న ఈషా రెబ్బకి అవకాశాలు తగ్గిన మాట వాస్తవమే కానీ ఇప్పటికీ తన ఫోటో షూట్స్ తో దర్శక నిర్మాతలను ఇంప్రెస్ చేయాలని ప్రయత్నిస్తుంది ఈషా.ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా చేస్తున్న మామా మశ్చీంద్ర సినిమాలో నటిస్తుంది ఈషా రెబ్బ. సినిమాలతో రాని క్రేజ్ ని ఫోటో షూట్స్ తో తెచ్చుకుంటున్న ఈషా రెబ్బ గ్లామర్ షో విషయంలో ఇక మీదట తగ్గేదేలే అన్నట్టు ప్రవర్తిస్తుంది. లేటెస్ట్ ఫోటో షూట్ ఆడియన్స్ కి ఫీస్ట్ అందించింది. మరి ఈ ఫోటో షూట్స్ ప్రభావం ఏ మేరకు అమ్మడికి అవకాశాల రూపంలో మారుతాయి అన్నది చూడాలి.ఈషా మాత్రం ఛాన్స్ లు వచ్చినా రాకపోయినా ఇన్ స్టాగ్రాం ఫోటో షూట్స్ విషయంలో మాత్రం ఇదివరకు కన్నా ఎక్కువ స్కిన్ షో చేస్తూ తన ఫాలోవర్స్ ని ఆకట్టుకుంటుంది.

# సురేందర్ రెడ్డి లిస్టులో ఉప్పెన బాబు

ఏజెంట్ సినిమాతో కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ సొంతం చేసుకున్న కమర్షియల్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి. అటు నిర్మాతగా నష్టపోవడంతో పాటు ఇటు దర్శకుడిగా కూడా సురేందర్ రెడ్డి ఇమేజ్ ని ఏజెంట్ చిత్రం డ్యామేజ్ చేసింది. అసలు సరైన కథ లేకుండా స్క్రిప్ట్ వర్క్ చేయకుండా సినిమా స్టార్ట్ చేసారని నిర్మాత అనిల్ సుంకర నేరుగానే సోషల్ మీడియాలో కామెంట్స్ చేశారు.ఇవి సురేందర్ రెడ్డికి మరింత మైనస్ అయ్యాయి. అయితే ఏజెంట్ ఆలోచనల నుంచి పూర్తిగా బయటకొచ్చిన సురేందర్ రెడ్డి ఇప్పుడు తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ పై వర్క్ చేస్తున్నారు. అందులో భాగంగా గీతా ఆర్ట్స్ లో ఒక సినిమాకి కమిట్ అయ్యి స్క్రిప్ట్ రాస్తున్నారు. అవకాశం ఉంటే అల్లు అర్జున్ ఆ మూవీ చేసే ఛాన్స్ ఉంది. గతంలో బన్నీకి రేసుగుర్రంతో బ్లాక్ బస్టర్ హిట్ ని సురేందర్ రెడ్డి ఇచ్చారు.ఇక తాజాగా వైష్ణవ్ తేజ్ కి ఓ కథని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమాకి అతనే దర్శకత్వం వహిస్తాడా లేదంటే కొత్తవారికి అప్పగించి స్టోరీ వరకే పరిమితం అవుతారా అనేది తెలియాల్సి ఉంది.గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఒక సినిమాని సురేందర్ రెడ్డి ఎనౌన్స్ చేశారు. అయితే ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ మూడ్ ప్లానింగ్ బట్టి ఈ చిత్రం పట్టాలు ఎక్కే ఛాన్స్ ఉంటుంది.ఇలా సురేందర్ రెడ్డి ప్రస్తుతం మెగా కాంపౌండ్ లో సెటిల్ అయిపోయి వరుస ప్రాజెక్ట్స్ ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే రేసుగుర్రం ధృవ్ సైరా నరసింహారెడ్డితో మూడు హిట్స్ మెగా ఫ్యామిలీకి సురేందర్ రెడ్డి ఇచ్చారు. ఇప్పుడు నెక్స్ట్ ప్రాజెక్ట్స్ కూడా మెగా ఫ్యామిలీ హీరోలతో చేయడానికి ప్లాన్ చేసుకుంటూ ఉండటం విశేషం.మెగా కాంపౌండ్ లో హీరోలకి తమ మీద మంచి నమ్మకం ఉండటంతో అక్కడ మరల బ్లాక్ బస్టర్ కొట్టి తన ఇమేజ్ ని మళ్ళీ తెచ్చుకోవాలని ఈ దర్శకుడు ఆలోచిస్తున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. మరి సురేందర్ రెడ్డి నెక్స్ట్ ప్రాజెక్ట్ ని ఎప్పుడు ఎవరితో ఎనౌన్స్ చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది





# సముద్రం లో 'దేవర' పెద్ద యుద్ధమే చేసాడు!

కొరటాల సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు సైతం క్లాసిక్ గా ఉంటాయి. అతని స్టోరీలు ఎంత క్లాస్ గా ఉంటాయో! హీరోల్ని ఎంత క్లాస్ గా ప్రజెంట్ చేస్తాడో? యాక్షన్ సన్నివేశాల్ని కూడా అంతే క్లాస్ గా..క్లాసిక్ గా చూపించడం ఆయన ప్రత్యేకత. అతని యాక్షన్ శైలిలో ఓ ఇంటెన్స్ ఉంటుంది. స్టోరీని ఎక్కడా డీవియేట్ చేయకుండా! స్టోరీతో పాటే ఫైట్లు డిజైన్ చేయడం ఆయన ప్రత్యేకత. ఆయన శైలికి తగ్గ స్టంట్ మాస్టర్లని ఎంపిక చేసుకుని సినిమాని తనదైన మార్క్ లో చూపిస్తాడు. 'మిర్చి' నుంచి 'భరత్ అనే నేను' వరకూ కొరటాల సినిమాల్లో ఫైట్లు ఎంత ఇన్నోవేటివ్ ..క్లాస్ గా ఉంటాయో తెలిసిందే.'జనతా గ్యారేజ్' లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ యాక్షన్ సన్నివేశాలు ఎంత ఇంటెన్స్ గా ఉంటాయో చూసాం. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్ కి ఆ ఫైట్లు మరింత వన్నె తీసుకొచ్చాయి. తాజాగా ఈ కాంబోలో 'దేవర' అనే మాస్ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన తారక్ ఫస్ట్ లుక్ పోస్టర్ లో మాస్ యాంగిల్ ఆకట్టుకుంటుంది. ఇందులో తారక్ జాలరి యువకుడి పాత్ర పోషిస్తున్నారు. ఆ పోస్టర్ లోనే కొరటాల మాసిజాన్ని ఓ రేంజ్ లో హీరోలో డిజైన్ చేసి వదిలాడు.ఇక ఈ సినిమాలో ఓ వాటర్ యాక్షన్ సీన్ ఉందని ..అది హైలైట్ అవుతుందని రెండు..మూడు నెలలుగా వినిపిస్తుంది. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాన్ని పూర్తిచేసారు. అయితే ఇది వాటర్ లో యాక్షన్ సీక్వెన్స్ అనడం తప్పు! ఆ ఫైట్ ఏ రేంజ్ లో ఉంటుందన్నది ఇంతవరకూ బయటకు రాలేదు.తాజాగా ఈ ఫైట్ కి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ లీక్ అందింది. ఇది సముద్రంలో యాక్షన్ సన్నివేశం అని తెలుస్తుంది. జాలరి పాత్ర కావడంతో ఈ ఫైట్ పూర్తిగా సముద్రంలో జరిగే యాక్షన్ సన్నివేశం అట. ఈ ఫైట్ ని చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది.ఇదొక బ్లూ మ్యాట్ సీన్. అచ్చంగా సముద్రాన్ని తలపిస్తుంది. అందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సముద్రమే కళ్ల ముందు ఉండేలా! ఓ వండర్ క్రియేట్ చేస్తారు. 'ఘాజీ'లో ఇలాంటి టెక్నాలజీ వినియోగించే సినిమా షూటింగ్ అంతా చేసారు.ఇప్పుడు దేవర లో యాక్షన్ సన్నివేశం కోసం అలాంటి అట్మాస్మియర్ క్రియేట్ చేసారు. ఈ ఫైట్ భారీ ఎత్తున చేసినట్లు తెలుస్తుంది. ఈ సీన్ కోసం వందల మంది ఫైటర్లని దించినట్లు సమాచారం. కొరటాల మార్క్ లో ఫైట్ హైలైట్ అవుతుందని సమాచారం.ఆఫైట్ కి ముందు ఫైటర్లు..ఎన్టీఆర్ మధ్య వచ్చే డైలాగులు పవర్ ఫుల్ గా ఉంటాయని..ముఖ్యంగా తారక్ జాలరి యాస్ మాస్ కి పీక్స్ లో కనెక్ట్ అవుతుందని అంటున్నారు. సినిమా మొత్తానికి ఈ ఫైట్ హైలైట్ గా ఉంటుందని..ఇది ఇంటర్వెల్ బ్యాంగ్ సీన్ అని వినిపిస్తుంది.



## ప్రజలకు అవసరమైన కీలక పత్రాలను అందించడమే 'జగనన్న సురక్ష'

--- కమిషనర్ రవి చంద్రా రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి జూన్ 27 విభారె న్యూస్ :- జగనన్న సురక్ష పథకం గురించి అవగాహన సదస్సును వైయస్సార్ సీపీ వార్డు ఇంచార్జ్ అమృత రాజు ఆధ్వర్యంలో 21 వార్డు యందు మంగళవారం నాడు మున్సిపల్ అధికారులు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ మహాబున్నిసా. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. హాజరు అయ్యారు . అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందకుండా పోరాదన్న లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి నాంది పలికిందన్నారు. అర్హత ఉన్నా కేవలం ధృవపత్రాలు లేవన్న కారణంతో లబ్ధి పొందలేని ప్రజలకు ఖచ్చితంగా అవసరమయ్యే కీలక ధృవపత్రాలను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఇంట్లోని ప్రభుత్వ సేవలకు సంబంధించి చిన్న సమస్యను కూడా ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో ఈ "జగనన్న సురక్ష" పథకం జూలై 1 వతేదిన కార్యాక్రం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో వలంటీర్లు ప్రతి గడపను సందర్శిస్తారని తెలిపారు. " సర్వీస్ ఫీజు లేకుండా సర్టిఫికెట్ల జారీ"జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్ లు, ఫోన్ నెంబర్ కు ఆధార్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్ లు ఉచితంగా జారీతో పాటు ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా అందించనున్నారు. అని అన్నారు.

## వేంపెంట చెంచు కాలనీ కి జీవనోపాధి కల్పించాలి..

బహుజన సమాజ్ పార్టీ డిమాండ్

పాములపాడు జూన్ 27 విభారే న్యూస్వేంపెంట చెంచు కాలనీకి జీవనోపాధి కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపెంట చెంచు కాలనీ సందర్శిస్తూ స్వాములు మాట్లాడుతూ ఈ గ్రామ చెంచు కాలనీ1988 కాలంలో ప్రభుత్వం గుర్తింపు పొందింది. ఆరోజు 22 కుటుంబాలకు ప్రభుత్వం గుర్తించి ఆ కుటుంబాలన్నిటికీ పక్కా గృహాలు నిర్మించి ఇచ్చింది.అయితే ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకొని ప్లాస్టిక్ పట్టాలతో పూరి గుడిసెలో నివసించాల్సిన పరిస్థితి ఈ కాలనీవాసులకు ఏర్పడింది కుటుంబ సభ్యులందరూ నిద్రించడానికి కూడా సరిపోని చిన్నచిన్న పూరి గుడిసెలు వర్షాలు ఎక్కువైనప్పుడు వర్షపు నీరు ఆ గుడిసెలోనే పారుతుండడం అలాంటి పరిస్థితుల్లో పిల్లాపాపలతో వృద్ధులు అందరూ కలిసి రాత్రి వేళల్లో పక్కన ఉన్నటువంటి హైస్కూల్లో తల దాచుకోవడం సరైన ఆర్థిక రాబడి లేక పెరిగిన నిత్యవసర వస్తువులు కొనలేక పౌష్టికారాన్ని కొరబడి బాలింతలు ముసలివారు యువకులు అందరూ అనారోగ్యాల పాలవుతూ దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్నారు.1990 దశకంలో ప్రభుత్వం వారు 22 చెంచు కుటుంబాలను గుర్తించి గ్రామంలోని 621 సర్వే నంబర్లో ఒక్కొక్క కుటుంబానికి 1.75 ఎకరాల చొప్పున వ్యవసాయ భూమి పంపిణీ చేసింది. అయితే 2009లో వచ్చిన వరదలలో ఆ భూమిలోని సారవంతమైన మట్టి మొత్తం కొట్టుకొని రాయితేలి వ్యవసాయానికి పనికిరాకుండా పోయింది.ప్రభుత్వం వారు చొరవ తీసుకొని పొలాల్లో మట్టితోలి సదునుచేస్తే మళ్లీ వ్యవసాయం చేసుకొని సాఫీగా జీవించడానికి అనుకూలంగా ఉంటుందని కాలనీలో అనారోగ్యం గా ఉన్న వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంతవరకు కాలనీలో ఆరో తరగతి చదివిన ఒక్క చెంచు బాలుడు కూడా లేకపోవడం వారి ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ప్రభుత్వం గుర్తించాలని జగనన్న కాలనీలో గృహాలు మంజూరైనప్పటికీ సొంతంగా గృహాలు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం తర్డ్ పార్టీకి ఇచ్చి వెంటనే గృహాలు నిర్మించేలా చూడాలని మూడు రోజుల వ్యవధిలో టీవీ వ్యాధితో చనిపోయిన భూమిని. వీరన్న ఇళ్ల.నాగవల్లి కుటుంబాలను ఆదుకోవాలని ప్రతి వారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే చెంచు కాలనీ ప్రజలను ఏకం చేసి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## శ్రీశైలంను సందర్శించిన జలవనరుల శాఖ మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి.

శ్రీశైలం జూన్ 27 విభారె న్యూస్.రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ శాఖ మంత్రి అది మూలపు సురేష్ లు మంగళవారం శ్రీశైలంను సందర్శించారు. వారిని ముందుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి లవన్న, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో వారికి శ్రీశైలం మల్లికార్జున, భ్రమరాంబ అమ్మవార్ల దర్శనం ను కల్పించారు.



## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన కార్యక్రమం







ఎమ్మిగనూరు, జూన్ 27విభారె న్యూస్ : ఎమ్మిగనూరు మండల కేంద్రమైన ఎంపీడీవో మీటింగ్ భవనం నందు ఈరోజు ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారిని శ్రీవాణి మాట్లాడుతూ సబ్సిడీ లోన్స్ గురించి మరియు పి ఎమ్ ఎఫ్ ఎం ఈ పథకం గురించి, అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని మీ వ్యాపారంలో తోడ్పడి అన్ని విధాలుగా సహకరించి ఆధునిక సాంకేతికతో మిమ్మల్ని పెద్ద వ్యాపారస్తులకు దీటుగా పోటీగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అదేవిధంగా వెలుగు సీసీ రాజన్న మాట్లాడుతూ పి ఎం ఎఫ్ఎం ఈ స్కీమ్ గురించి వివరించడం జరిగింది. ఎమ్మిగనూరు డి ఆర్ పి ప్రశాంత్ మాట్లాడుతూ పి ఎం ఎఫ్ ఎం ఈ స్కీమ్ యొక్క ఉద్దేశము దానికి సంబంధించిన అర్హతలు, కావలసిన డాక్యుమెంట్స్ ఏ విధంగా అప్లై చేయాలో వీటి గూర్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మహిళలకు ఇది మంచి అవకాశం అని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజన్న, గంగాధరయ్య ,ఈశ్వర మ్మ, అరుణమ్మ ,మాబి మరియు వి ఓ ఎస్ ఎస్లు మరియు వివో బీ లు ఎస్ హెచ్ జి మెంబర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పాఠశాలలో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్‌వర్కర్లకు ఉచిత గ్యాస్ సరాపర చేయాలి




కర్నూలు, జూన్ 27విభారె న్యూస్ :ఏపీ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఉచితంగా గ్యాస్ సరాపర చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జే నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఏపీ పాఠశాలల పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కర్నూల్ లో కేకే భవన్ నందు లీలావతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటి జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు 400 రూపాయల నుండి ఈరోజు 1200 రూపాయలు గ్యాస్ సిలిండర్ కొంటున్నారని వీటివల్ల ఆర్థిక భారం వాళ్లకు వచ్చే బిల్లులు జీతాలు గ్యాస్ కొనుగోలుకే సరిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వము ఉచితంగా గ్యాస్ సరాపరచేయాలని డిమాండ్ చేశారుమరోవైపు రాగి జావా బెల్లం రాగి పిండి నాణ్యత లోపించిందని వీటిని సరాపరచేసే ఏజెన్సీ పైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు రాగి పిండి బెల్లం సమానంగా వేయాలని ఆదేశాలు ఉన్నాయి కానీ రాగి పిండి ఒక భాగమే ఒక భాగము రెండు భాగాలు బెల్లం వేస్తేనే రుచికరంగా ఉంటుందని అదనంగా బెల్లం కొనుగోలు వల్ల మిడ్డీ మిల్స్ ఏజెన్సీ పై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా మెనూ విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని చార్జీలు కనీస వేతనం 6000 రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత యూనిఫామ్ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారమిడ్డీ మిల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లీలావతి మాట్లాడుతూ రోజుకు ఒక మెనూలు మార్పులు వల్ల పని భారం పెరుగుతున్నదని వంట షెడ్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని నాడు నేడు పాఠశాలల అభివృద్ధి జరుగుతున్నదని దానికి అనుగుణంగా హెల్పర్ల సంఖ్యను ఆయాల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు భవిష్యత్తులో సమస్యలన్నిటిని పరిష్కరించకపోతే దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారుసమావేశంలో రజియా జహారాభి సరోజమ్మ దేవమ్మ శ్రీ వాణి డబ్ల్యూ రావు పద్మ సునంద అంబుబాయి బాలమ్మ పద్మావతి సోఫియా మునీశ్వరమ్మ లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత భవన నిర్మాణాల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



--జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

నంద్యాల మా ప్రతినిధి జూన్ 27 విభారె న్యూస్ :-ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత ఇంజనీర్లను సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడమని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాల్సిన ప్రాధాన్యత భవన నిర్మాణాల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రాధాన్యత భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని గతంలో పదేపదే పలుమార్లు చెప్పినప్పటికీ అలక్ష్యం చేసి ప్రగతి చూపించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాధాన్యత భవన నిర్మాణాల ప్రగతిపై ప్రతివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తున్న నేపథ్యంలో ప్రగతి తీసుకో రాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భవన నిర్మాణాలకు నిధుల కొరత లేదని, సిమెంట్ కూడా స్థానికంగా కొనుగోలు చేసి బిల్లులు సమర్పించాలని గతంలో నిర్దేశించి ఉన్నామని అయినప్పటికీ నిర్మాణాల ప్రగతిలో ఇంజనీరింగ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. నిర్లక్ష్యం చేస్తూ ప్రగతి చూపని ఇంజనీర్ల పై సస్పెన్షన్ కు చర్యలు తీసుకోమని సిఫారసు లేఖలు కూడా ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు. రూఫ్ స్థాయిలో ఉన్న 87 ప్రాధాన్య భవనాలను స్లాబ్ స్థాయికి తీసుకురావాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్లాబ్ స్థాయిలో ఉన్న 114 భవనాలను ఫినిషింగ్ స్టేజ్ కి తీసుకొచ్చి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సంబంధించి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిపై ప్రతిరోజు సమీక్షించి రోజువారీ నివేదికలు అందజేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 414 గ్రామ సచివాలయాల భవనాలకు కాను 208 భవనాలు, 393 రైతు భరోసా కేంద్రాలకు గాను 108 భవనాలు, 267 వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలకు గాను 45 భవన నిర్మాణ పనులు పూర్తయినట్లు కలెక్టర్ కు పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ నివేదించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఇలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## 30 తేదీ మండల విద్యుత్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి. - - సిపిఐ




నంద్యాల మా ప్రతినిధి జూన్ 27 విభారె న్యూస్ :-రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకునేందుకు మరోసారి విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమని విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే ప్రజా ఉద్యమం తప్పదని జిల్లావ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ విద్యుత్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల వినియోగించిన విద్యుత్ బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అధిక వసూళ్లకు పాల్పడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాదుడుపై ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సమాయత్తం కావాలని విద్యుత్ సర్దుబాటు చార్జీలు , స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రజలపై మరోసారి జగన్ ప్రభుత్వం సర్ చార్జి పేరుతో విద్యుత్ బాదుడు ను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ న విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు. ప్రజానీకం పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పేద ప్రజలకు రక్షణగా జగనన్న సురక్ష కార్యక్రమం

ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా

నంద్యాల మా ప్రతినిధి జూన్ 27 విభారె న్యూస్ :-ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం. జరిగింది. అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందని వారికి, అలాగే ప్రజలకు అవసరమైన కీలక దృవపత్రాలను ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఆయా గ్రామ, వార్డు సచివాలయా పరిధిలో సంబంధిత అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తూ, పథకాలకు చెందిన కీలక సర్టిఫికెట్లను మంజూరు చేసే బృహత్తర కార్యక్రమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల నియోజకవర్గ స్థాయిలో ఇప్పటికే ఆయా గ్రామ, వార్డు సచివాలయా పరిధిలో వాలంటీర్లు, గృహసారధులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి నంద్యాల నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాషావలి, దృ శ్యకలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్దం శివరాం, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## గో సంరక్షకులకు బైండోవర్ కేసులా.. వేల్పులగోపాల్



కోడుమూరు జూన్ 27 విభారే న్యూస్కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు గో సంరక్షకులపైన బైండోవర్ కేసులు పెట్టడాన్ని ఖండించిన వేల్పులగోపాల్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా గోవులను శిక్షించే వాల్ల మీద మాత్రమే పెట్టవలసిన బైండొవర్ కేసులను గోవులను రక్షించేవారిపైన

పెట్టడం దారుణమనీ గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయాలనీ కులమాతలకు అతీతంగా మతసమారస్యం కోసం చూడవలసిన పోలీస్ అధికారులు గో సంరక్షకులపై కేసులు పెట్టడం తగదనీ గో సంరక్షకులపైన కక్ష సాధించడం దారుణమన్నారు తక్షణమే బైండొవర్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190